# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్థన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

SCAN ME

తెలంగాణ | గురువారం, 11 - జనవరి - 2024 | సంపుటి : 16 | సంచిక : 188 | పేజీలు 08 | వెల : 6/-

## మేడిగడ్డపై చకచకా అడుగులు



- బ్యారేజీపై జ్యుడీషియల్ విచారణ
- హైకోర్టు చీఫ్ జస్టిస్ కు రేవంత్ సర్కార్ లేఖ
- కుంగుబాటును సీరియస్‌గా పరిగణిస్తున్న ప్రభుత్వం
- కొనసాగుతున్న విజిలెన్స్ దాడులు
- నిజాల నిగ్గు తేల్చే వ్యూహం

హైదరాబాద్,జనవరి10 : మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటుపై జ్యుడీషియల్ విచారణకు సిట్టింగ్ జడ్జిని కేటాయించాలని తెలంగాణ హైకోర్టు చీఫ్ జస్టిస్ కు రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం లేఖరాసింది. మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటుపై జ్యుడీషియల్ విచారణ నిర్వహిస్తామని తెలంగాణ శాసనమండలిలో ముఖ్యమంత్రి అనుముల రేవంత్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ మేరకు తెలంగాణ హైకోర్టు చీఫ్ జస్టిస్‌కు రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసింది. మేడిగడ్డ బ్యారేజీ కుం గుబాటు విషయమై రాష్ట్ర వ్యా ప్తంగా 12చోట్ల విజిలెన్స్ అధికారులు ఏక కాలంలో సోదాలు నిర్వహిస్తున్నారు. ఇరిగేషన్ కార్యాలయంలో ఇటీవల కీలకమైన కంప్యూటర్లు, ఫైల్స్ మాయం కావడంపై మిగతా 8లో..



## తెలంగాణలో కొత్త విద్యుత్ పాలసీ

- వివిధ రాష్ట్రాల విద్యుత్తు విధానాలపై అధ్యయనం
- పక్కాగా విద్యుత్ సరఫరాకు ప్రణాళికలు
- నిరతంర విద్యుత్..గృహజ్యోతిపై సిఎం రేవంత్ సమీక్ష

హైదరాబాద్,జనవరి10 : తెలంగాణలో కొత్త విద్యుత్ పాలసీ తేవాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించుకున్నారు. విద్యుత్తు రంగ నిపుణులు, వివిధ రాష్ట్రాల విద్యుత్తు విధానాలను సమగ్రంగా అధ్యయనం చేసి, శాసనసభలో చర్చించి తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర విద్యుత్తు విధానాన్ని అమలు చేయాల్సిన అవసరముందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. సచివాలయంలో విద్యుత్ శాఖ అధికారులతో బుధవారం సుదీర్ఘంగా సమీక్షించారు. ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, డి.శ్రీధర్ బాబులతో కలిసి నిర్వహించిన ఈ సమీక్షా సమావేశంలో విద్యుత్తు వినియోగం, 24 గంటలపాటు నిరంతర విద్యుత్తు సరఫరా, విద్యుత్తు సంస్థల ఉత్పత్తి, కొత్తగా ఉత్పత్తి చేయడానికి తీసుకోవాల్సిన చర్యలు, ఎన్నికల్లో ఇచ్చిన గృహజ్యోతి పథకానికి 2వందల యూనిట్లను అందించడానికి తీసుకోవాల్సిన చర్యలు వంటివాటిపై సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి, వివిధ విద్యుత్ కంపెనీల నుంచి విద్యుత్ కొనుగోళ్లు,



రాష్ట్రంలో విద్యుత్ వినియోగం, డిస్కమ్ల పనితీరు, ఆర్థిక పరిస్థితిపైనా వివరాలను సీఎంకు అధికారులు వివరించారు. మిగతా 8లో..

## నిరంతరం పచ్చదనం పెంపు



- 33 శాతం పచ్చదనం కోసం కృషి
- అటవీ అధికారులకు మంత్రి కొండా సురేఖ నిర్దేశం

హైదరాబాద్,జనవరి10 : రాష్ట్రవ్యాప్తంగా పచ్చదనం పెంచే కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగాలని అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆకాంక్షించారు. హరితహారం పై ఇప్పటి దాకా జరిగిన పురోగతి, రానున్న సీజన్ కోసం తీసుకోవాల్సిన చర్యలపై సచివాలయంలో మంత్రి సమక్షించారు. అటవీ, గ్రామీణ అభివృద్ధి, మునిసిపల్, హెచ్ఎండిఏ, జిహెచ్ఎంసి, హార్టీ కల్చర్, ఉన్నతాధి కారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. అటవీ రక్షణ, పచ్చదనం పెంపు నిరంతరాయ ప్రక్రియ అని మంత్రి తెలిపారు. లక్షిత 33 శాతం పచ్చదనం కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని కోరారు. మొక్కలు నాటడం, నర్సరీలు, అటవీ సంబంధిత కార్యక్రమాల్లో ప్లాస్టిక్ వినియోగాన్ని వీలైనంతవరకు తగ్గించాలని మంత్రి సూచించారు. ప్రజలకు ఇంటి అవసరాలకు ఉపయోగపరమైన, మిగతా 8లో..

## తప్పులు బయటపడడంతో విమర్శలా

### బిఆర్ఎస్ నేతల తీరుపై సీతక్క ఆగ్రహం

హైదరాబాద్,జనవరి10 : గత పదేళ్లలో తమ తప్పులు బయటపడడంతో బిఆర్ఎస్ నేతలు ఉలిక్కి పడుతున్నారని మంత్రి సీతక్క అన్నారు. అప్పులకుప్పగా తెలం గాణను అథమస్థానంలోకి నెట్టారని మండి పడ్డారు. స్వార్థం కోసం తెలవంగాణ ప్రయోజనాలను పణంగా పెట్టారని అన్నారు. అందుకే కాంగ్రెస్ ప్రమాణ స్వీకారం చేసిన రోజు నుంచే కాంగ్రెస్‌పై బీఆర్ఎస్ నేతలు విమర్శలు చేస్తున్నా రని మంత్రి సీతక్క అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. ఆర్టీసీ బస్సులలో మహిళల ఉచిత ప్రయాణాన్ని బీఆర్ఎస్ ఓర్వలేకపోతోందన్నారు. బీఆర్ఎస్ నేతలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని కాంగ్రెస్ నాయకులు గట్టిగా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని కాంగ్రెస్ ప్రభు త్వం అమలుచేసి తీరుతుందని స్పష్టం చేశారు. నియోజకవర్గాల్లో ఓడిన కాం గ్రెస్‌అభ్యర్థులు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు తీర్చాలన్నారు. రాష్ట్రం బాగుండాలంటే కేంద్రంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం రావాలన్నారు. పార్ల మెంట్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో కాంగ్రెస్‌ను గెలిపించాలని మంత్రి సీతక్క కోరారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటుదాం

- కాంగ్రెస్ వారివి బూటకపు వాగ్దానాలు
- కెసిఆర్‌తోనే తెలంగాణకు న్యాయం
- ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నిలుపుకునే నిజాయితీ చిత్తశుద్ధి కాంగ్రెస్ పార్టీకి లేదు
- ప్రజల విశ్వాసాన్ని స్వల్పకాలంలో కోల్పోయే లక్షణం కాంగ్రెస్ పార్టీ సొంతం
- గత చరిత్రను పరిశీలిస్తే అర్థమయ్యేది కూడా అదే
- కేసీఆర్ అనే మూడు అక్షరాలే పవర్ ఫుల్
- భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్




హైదరాబాద్,జనవరి10 : ప్రజల విశ్వాసాన్ని స్వల్పకాలంలో కోల్పోయే లక్షణం కాంగ్రెస్ పార్టీ సొంతమని, గత చరిత్రను పరిశీలిస్తే అర్థమయ్యేది అదేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఅర్ అన్నారు. ఇప్పటి మాదిరే 1989 అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ ని తిరస్కరించి కాంగ్రెస్ గెలిపించిన ప్రజలు కేవలం ఏడాదిన్నర స్వల్పకాలంలోనే కాంగ్రెస్ పార్టీ మీద విశ్వాసాన్ని కోల్పోయారన్నారు. ప్రజా విశ్వాసం కోల్పోయిన కాంగ్రెస్ పార్టీ అనంతరం జరిగిన నాటి లోకసభ ఎన్నికల్లో ఘోర పరాజయం పాలయ్యిందని, మిగతా 8లో..

## మధురై కోర్టుకు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు

- మాణిక్కం ఠాకూర్ పరువునష్టం కేసులో హాజరు

మధురై,జనవరి10 : తెలంగాణ కాంగ్రెస్ మాజీ ఇన్‌ఛార్జ్, ఎంపీ మాణిక్కం ఠాగూర్ సోషల్ మీడియా ప్లాట్‌ఫాం ఎక్స్‌లో షేర్ చేసిన ఫోటోలు రాజకీయంగా మరింత వేడిరాజేశాయి. ఎల్‌బీ నగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మధురై కోర్టు ఆవరణలో కూర్చొని ఉన్న ఫొటోలను మాణిక్కం ఠాగూర్ షేర్ చేసి తనపై వచ్చిన ప్రతి ఆరోపణపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామంటూ స్పష్టంచేశారు. మాణిక్కం ఠాగూర్ వేసిన పరువునష్టం దావా కేసులో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు మధురై కోర్టుకు హాజరయ్యారు. వీరు కోర్టు ఆవరణలో కూర్చున్న ఫోటోలను 'ఎక్స్' వేదికగా షేర్ చేసిన ఠాగూర్.. 'మాపై వచ్చిన ప్రతి ఆరోపణపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. వారు నాపై చేసిన తప్పుడు ఆరోపణలపై స్పందిస్తూ మధురై కోర్టులో పరువు నష్టం కేసు వేశాను. టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కౌశిక్ రెడ్డి, సుధీర్ రెడ్డి ఇద్దరూ మదురై కోర్టుకు హాజరుకాగా.. ధర్మాసనం వారిపై ఎన్‌బిడబ్ల్యూ (నాన్ బెయిలబుల్ వారంట్) జారీ చేసింది..' అంటూ ఎక్స్‌లో రాశారు.

## అధికారుల నిర్లక్ష్యంపై సర్కారు సీరియస్

- ఇద్దరు అధికారులపై ప్రభుత్వం సస్పెన్షన్ వేటు
- ఆలసత్వం చేస్తే సహించేది లేదు అనే సంకేతాలు


హైదరాబాద్,జనవరి10 : ప్రజాపాలన కార్యక్రమాన్ని తెలంగాణ ప్రభుత్వం చాలా ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. తాజాగా ప్రజాపాలన దరఖాస్తులను భద్రపరచడంతో నిర్లక్ష్యం వహించిన ఇద్దరు అధికారులపై ప్రభుత్వం సస్పెన్షన్ వేటు వేసింది. సోమవారం బాలానగర్ లో డేటా ఎంట్రీ కోసం అభయహస్తం దరఖాస్తులను తరలిస్తుండగా రోడ్డుపై పడిపోయాయి. అయినా అధికారులు పట్టించుకోలేదు.దీనికి బాధ్యులైన హయత్ నగర్ సూపరింటెండెంట్ మహేందర్ ను సస్పెండ్ చేస్తూ జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రాస్ ఉత్తర్వులు జారీ చేశారు. కుత్బుల్లాపూర్ లోనూ అభయహస్తం దరఖాస్తులు ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో కనిపించడంతో సంబంధిత అధికారిపై సస్పెన్షన్ వేటు వేశారు. ఏ ఒక్క అప్లికేషన్ వదలకుండా అప్లోడ్ చేయాలని కమిషనర్ ఆదేశించారు. అర్హులైన వారు అందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో వచ్చే వాటిని నమ్మొద్దని కోరారు. ప్రస్తుతం ప్రజాపాలన దరఖాస్తులన ఆన్ లైన్ లో అప్లోడ్ చేస్తున్నారు.కోటి 25లక్షల అప్లికేషన్లను 30 వేల మంది జనవరి 30 వరకు ఆన్ లైన్‌లో ఎంట్రీ చేస్తామని అధికారులు చెబుతున్నారు. సోమవారం సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలన వెబ్ సైట్ కూడా ప్రారంభించారు.ప్రజాపాలన హామీల అమలు కోసం కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేశారు. కేబినెట్ సబ్‌కమిటీ చైర్మన్‌గా డిప్యూటీ సీఎం భట్టిని నియమించారు. కమిటీ సభ్యులుగా శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నియమించిన సంగతి మిగతా 8లో..

## రాముడి పేరుతో బిజెపి రాజకీయం

### సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ

హైదరాబాద్,జనవరి10 : బీజేపీ హటావో దేశ్ కి బచావో నినాదంతో ఇండియా కూటమిలో భాగస్వామ్యమై ఉన్నామని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. శ్రీరాముడు మంచివాడే కాదని ఎవరు కూడా అనరని.. రాముని పేరుతో రాజకీయం చేయడం ఏమాత్రం సరికాదన్నారు. అక్షింతల పేరిట రాముడిని రాజకీయం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. గత ఎన్నికల్లో కేసీఆర్ అహంకారమే బీఆర్ఎస్‌ను ఓడించిందని తెలిపారు. ఇప్పుడున్న ప్రభుత్వం ప్రజాపాలన

## ఎసిబి వలలో చిక్కిన అవినీతి చేపలు



హైదరాబాద్,జనవరి10 : ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఏసీబీ దాడులు కలకలం సృష్టించాయి. నిర్మల్, మంచిర్యాల జిల్లాలో ఏసీబీ వరుస దాడులకు అవినీతి చేపలు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాయి. నిర్మల్ జిల్లా కడెం మండలంలో ఓ రైతు నుంచి లంచం తీసుకుంటూ కడెం ఎమ్మార్వో, డీటీ పట్టుబడగా.. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ఎంపీడీవో కార్యాలయంలో ఏసీబీ అధికారులు జరిపిన దాడుల్లో 15 వేల రూపాయల లంచం తీసుకుంటూ కాసిపేట పంచాయితీ రాజ్ ఏఈ పట్టుబడ్డారు. మంచిర్యాల జిల్లాలోని బెల్లంపల్లి ఎంపిడివో కార్యాలయంపై ఏసీబీ అదికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో బాదితుని వద్ద నుండి 15 వేలు లంచం తీసుకుంటూ కాసిపేట పంచాయతీ రాజ్ ఏఈ పరంజ్యోతి ఏసీబీ అదికారులకు చిక్కారు. ఏఈ పాత పనికి బిల్లు కోసం లంచం డిమాండ్ చేయడంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించారు. దీంతో ఏఈ పెర్కపల్లి పంచాయతీ సెక్రెటరీ వీరబాబు ద్వారా రూ. 15 వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా ఏసీబీకి చిక్కారు. ఏఈ పరం జ్యోతి, పెర్కపల్లి పంచాయతీ కార్యదర్శి వీర బాబును అదుపులోకి తీసుకున్న ఏసీబీ అధికారులు విచారణ కొనసాగిస్తున్నారు.

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
11-01-2024


## " ఎమ్మార్పీఎస్ చిన్న గూడూరు నూతన మండల కమిటీ ఎన్నిక"



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త

మహాజన నేత గౌరవ శ్రీ మంద కృష్ణ మాదిగన్న ఆదేశాల మేరకు ఈరోజు చిన్నగూడూరు మండలంలోని విస్సంపల్లి గ్రామం లో నూతన మండల కమిటీ ని నిర్వహించడం జరిగినది ఈ కార్య క్రమానికి ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మహబూబాబాద్ జిల్లా ఇన్చార్జి బిరు మహేందర్ మాదిగ హాజరై ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది.అనంతరం మాదిగ యువకులతో ఎమ్మార్పీఎస్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు శాగంటి రమేష్ మాదిగ అధ్య క్షతన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ యొక్క సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ ఎంఎస్ పి జిల్లా ఇంఛార్జి బిర్రు మహేందర్ మాదిగ మాట్లాడుతూ ఎంఆర్పీఎస్ నూతన కమిటీ ప్రకటించడం జరిగినది ఎమ్మార్పీఎస్.నూతన మండల కమిటీ అధ్య క్షులు:తుడుం ప్రభాకర్ మాదిగ అధికార ప్రతినిథి:ధర్మారపు. శ్రీనివాస్ మాదిగ కార్య దర్శి:సదినం వెంకన్న మాదిగ సహాయ కార్యదర్శి:ధర్మారపు కరుణాకర్ మాదిగ ఉపాధ్యక్షులు ఫ ణిందర్ మాదిగ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగు రవి మాదిగ చాగంటి శీను మాదిగ వెంకన్న మాదిగ నరేష్ మాదిగ రమేష్ మాదిగ కరుణాకర్ మాదిగ పాల్గొన్నారు సామాజిక ఉద్యమ నమస్సులతో శాగంటి రమేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మహబూబాబాద్ జిల్లా.

# ఆరోగ్యానికి పెద్దపీట

### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యానికి పెద్ద పీట వేస్తుందని రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం మంత్రి, ఖమ్మం రూరల్ మండలం మల్లెమడుగు, ఏదులాపురం, కొండాపురం గ్రామాల్లో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాల భవనాలను ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ పేద ప్రజలకు చేరువలో మెరుగైన వైద్య సేవలు అందించడానికి గ్రామాల్లో పల్లె దవాఖానాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజాపాలన కావాలని రాష్ట్ర ప్రజలు కోరుకున్నారన్నారు. ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీలు ఇచ్చామని, ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజుల్లోనే రెండు గ్యారెంటీ లు అమలుచేసామని తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమం ద్వారా అధికారులు ప్రజల దగ్గరకు వచ్చి వారి కష్టాలు తెలుసుకున్నారన్నారు. హామీల అమలుకు కార్యాచరణకు అధికార యంత్రాంగం ప్రజల గుమ్మం వద్దకు వచ్చి దరఖాస్తులు స్వీకరించారన్నారు. దరఖాస్తుల్లో ఇచ్చిన ప్రజల కోరికలను పేదవారిలో అతి పేదవారి నుంచి మొదలుకుని అర్హులైన వారందరికీ అందిస్తామని మంత్రి అన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులను చూపి, ఇచ్చిన హామీల నుండి తప్పించుకునే ప్రభుత్వం కాదు ఇందిరమ్మ ప్రభుత్వమని తెలిపారు. ఎన్ని అవాంతరాలు, కష్టాలు ఎదురైన ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు తీర్చడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని మంత్రి అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, జిల్లాలో 56 ప్రాథమిక ఆరోగ్య ఉ పకేంద్రాలకు నూతన భవనాలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఒక్కో భవనానికి రూ. 20 లక్షల వ్యయంతో చేపట్టామన్నారు. పేద ప్రజలకు మరింత చేరువలో మెరుగైన వైద్య సేవలు అందించడానికి అన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమీషనర్



సునీల్ దత్, ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. బి. మాలతి, పంచాయతీ రాజ్ ఎస్ఇ చంద్రమౌళి, ఆర్ అండ్ బి ఎస్ఇ శ్యామ్ ప్రసాద్, మిషన్ భగీరథ ఇఇ లు పుష్పలత, వాణిశ్రీ, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, ఖమ్మం రూరల్ ఏసీపీ బస్వారెడ్డి, వైద్యాధికారులు డా. సైదులు,డా.శ్రీదేవి,అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఆకర్షణీయంగా నేనుసైతం కాలమానిని

### సీపీఐ జిల్లా కార్యదర్శి బి. విజయ్ సారధి రెడ్డి



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త

నేనుసైతం స్వచ్ఛంద సేవా సంస్థ బాధ్యులు గత 16 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న కార్యక్రమాల చిత్రాలతో రూపొందించిన 2024 క్యాలెండర్ ఆకర్షణీయంగా,ఆకట్టుకునే విధంగా ఉందని సీపీఐ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బి.విజయ్ సారధి రెడ్డి అన్నారు.జిల్లా కేంద్రంలోని వీరభవన్‌లో పార్టీ నాయకులతో కలిసి బుధవారం ఆయన నేనుసైతం క్యాలెండర్ ను ఆవి ష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.పర్యావరణ పరిరక్షణ,జీవవైవిధ్య సంరక్షణ కోసం నేనుసైతం గత 16 సంవత్సరాలుగా ఎన్నో స్ఫూర్తిదాయక కార్యక్రమాలను నిర్వ హిస్తుందని కొనియాడారు. ఈ క్రమంలో ఎన్నో వ్యయ ప్రయాసాలు ఎదురైనా ప్రకృతమ్మ సేవే పరమావధిగా ముందుకు సాగుతున్నారని అన్నారు.అకుంఠిత దీక్ష,అలుపెరుగని పోరాటాలతో తామ నుకున్న లక్ష్యాలను చేరుకుంటున్నారని అన్నారు.నేనుసైతం కుటుంబ సభ్యులు ఇలాంటి మరెన్నో కార్యక్రమాలను నిర్వహించి దినదినాభివృద్ధి చెందాలని కొరుకుంటున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్య క్రమంలో సీపీఐ మహబూబాబాద్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి. అజయ్ సారధి రెడ్డి, నేను సైతం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మహ్మద్ సుభాని, ప్రధాన కార్యదర్శి మహ్మద్ సలీమ, సీపీఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్, నాయకులు రేషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, కట్లోజు పాండురంగాచారి, తండ సందీప్, మంద శంకర్, మేక వీరన్న, నక్క నాగార్జున పాల్గొన్నారు.

## పుట్టినరోజు సందర్భంగా నిత్యవసర సరుకులు పంపిణీ




టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మండలం నాగులవంచ గ్రామంలో జాన్ మియా భార్య సైదాబీ. జాన్మియాకు ఒక కాలు లేక తీవ్రమైన గడవని పరిస్థితిలో ఆ కుటుంబం ఉంది. ఈ విషయం చింతకాని మండల బిజెపి యువమోర్చా అధ్యక్షుడు కొండా గోపి గ్రహించి, వారి పుట్టినరోజు సందర్భంగా వారికి ఒక నెలకు సరిపడా బియ్యము కూరగాయలు వంటనూనె పండ్లు మరియు ఇతర ధాన్యాలను అందించడం జరిగింది. ఈ సందర్భంగా కొండా గోపి మాట్లాడుతూ, వీరి పరిస్థితి నా దృష్టిలోకి రాగానే చాలా బాధేసింది అని నా వంతు వీరికి ఎలా అయినా సహాయం చేయాలని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో శివ, రాజేష్, సతీష్, కాశిమ్, గోపి తదితర యువకులు పాల్గొన్నారు.

## కళాకారుల సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### ఎస్ఎస్ కల్చరల్ అండ్ స్వచ్ఛంద సేవ సొసైటీ




టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బాయ్స్ హై స్కూల్ గ్రౌండ్ లో జనవరి 12న నిర్వహించే కళాకారుల సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎస్ఎస్ కల్చరల్ అండ్ స్వచ్ఛంద సేవ సొసైటీ నాయకులు కోరారు. బుధవారం జిల్లా ప్రెస్ క్లబ్ లో ఎస్ఎస్ కల్చరల్ అండ్ స్వచ్ఛంద సేవ సొసైటీ నాయకులు సంస్థ నిర్వహించే సన్మాన కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ లను విడుదల చేశారు. అనంతరం సంస్థ ప్రధాన కార్యదర్శి కోప్పర్తి సురేందర్ మాట్లాడుతూ, తెలంగాణ సాధన కోసం ఎన్నో పోరాటాలు చేసిన కళాకారులకు ఎలాంటి గుర్తింపు దొరకలేదని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో పోరాడిన కళాకారులను శుక్రవారం బాయ్స్ హైస్కూల్ గ్రౌండ్ లో ఎస్ఎస్ కల్చరల్ అండ్ స్వచ్ఛంద సేవ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించే కళాకారుల సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి, రామగుండం సిపి రేమ రాజేశ్వరి, మంచిర్యాల జిల్లా కలెక్టర్ బాధవత్ సంతోష్ హాజరవుతారని తెలిపారు. జిల్లాలోని సబ్బండ వర్గాల ప్రజలు, కళాకారులు ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు, విద్యార్థులు హాజరై విజయవంతం కోరారు.

## అవార్డు గ్రహీతలకు ఘన సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

హైదరాబాద్ రవీంద్రభారతిలో జనవరి 3న జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 193వ జయంతిని పురస్కరించుకుని ఉత్తమ మహిళా అవార్డులను అందజేయగా,బిసి సంక్షేమ సంఘం నేతృత్వంలో అవార్డు గ్రహీతలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మందమర్రి నాగార్జున కాలనీకి చెందిన వల్లాల భాగ్యలక్ష్మి గోపికృష్ణ లు కోలాటంలో అవార్డులు, బహుమతులు, ప్రశంస పత్రాలు పొందగా, రవీంద్రభారతిలో జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ , మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు మని మంజరి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ల చేతుల మీదుగా ఉత్తమ మహిళ అవార్డు అందుకున్నారు. దీనిలో భాగంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఉదారి చంద్రమోహన్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం మందమర్రి బీసీ సంక్షేమ సంఘం పట్టణ కమిటీ సభ్యులు వల్లాల భాగ్యలక్ష్మి దంపతులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కొండిల్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి, తడిగొప్పుల రవిరాజా, వర్కింగ్ ప్రెసిడెంట్ సకినాల శంకర్, యూత్ అధ్యక్షులు ముడారపు శేఖర్, ఉపాధ్యక్షులు జాడ క్రాంతి కుమార్, కార్యదర్శులు దేవరపల్లి ప్రభాకర్, కట్కోజుల వేణు, జమాల్ పూరి నర్సోజి, పోలు సంపత్, మహారాజు సంపత్, బీసీ సంఘం నాయకులు రామసాని శేఖర్, బేర వేణుగోపాల్, ఇసాక్, జావిద్ ఖాన్, బూర రాజయ్య, కార్యవర్గ సభ్యులు మునిశెట్టి సత్యనారాయణ , ఎదులాపురం రాజు, కొండిల్ల మోహన్, ముత్తోజు రాజు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

టైమ్స్ అఫ్ వార్త, మందమర్రి:-



పట్టణం లోని పాత బస్టాండ్ ఏరియాలోని జయశంకర్ చౌరస్తాలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో పట్టణంలోని దీపక్ నగర్ ప్రాంతానికి చెందిన కుంచాల ఆంజనేయులు (47) అనే వ్యక్తి లారీ ఢీకొని మృతి చెందాడు. స్థానికుల కథనం ప్రకారం ఒంగోలు నుండి బతుకుదేరు కోసం వచ్చిన ఆంజనేయులు తాపీ మేస్త్రిగా పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. బుధవారం మధ్యాహ్నం సమయంలో పాత బస్టాండ్ ప్రాంతం నుండి మార్కెట్ వైపు ద్విచక్ర వాహనం పై వెళ్తుండగా మంచిర్యాల నుండి బెల్లంపల్లి వైపు వెళ్తున్న లారీ ఢీ కొట్టడంతో టైరు కింద పడి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. ఘటన స్థలానికి చేరుకున్న సిఐ మహేందర్ రెడ్డి, ఎస్సై చంద్ర కుమార్ లు ప్రమాద వివరాలు పరిశీలించి మృత దేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని లారీ డ్రైవర్ ను అదుపులోకి తీసుకుని విచారణ చేపడుతున్నట్లు సిఐ మహేందర్ రెడ్డి, ఎస్సై చంద్ర కుమార్ లు తెలిపారు.

## చంద్రుగొండలో కామన్ ఫెసిలిటీ(వెదురు)ఉత్పత్తుల సంస్థ ప్రారంభం





### -ఆదివాసీల స్థితిగతులను మెరుగుపరిచేందుకే బ్యాంబో క్లస్టర్

### - జాతీయ సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమల డైరెక్టర్ ఆఫ్ జనరల్ గ్లోరి స్వరూప

### - చంద్రుగొండలో కామన్ ఫెసిలిటీ సెంటర్ ను ప్రారంభించిన డైరెక్టర్ ఆఫ్ జనరల్

### - మేళ తాళాలతో డైరెక్టర్ ఆఫ్ జనరల్ నం ఘనంగా స్వాగతం పలికిన గిరిజనులు

టైమ్స్ అఫ్ వార్త చంద్రుగొండ

ఆదివాసీల స్థితిగతులను మెరుగుపరిచి వారు ఆర్థికంగా ఎదిగేందుకే కామన్ ఫెసిలిటీ సెంటర్ (సిఎఫ్ సి) బ్యాంబో క్లస్టర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని. జాతీయ సూక్ష్మ చిన్న మధ్యతర పరిశ్రమల డైరెక్టర్ ఆఫ్ జనరల్ గ్లోరి స్వరూప అన్నారు. బుధవారం చంద్రుగొండ మండల పరిధిలోని బెండాలపాడు గ్రామంలో ప్రకృతి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బ్యాంబో క్లస్టర్ (వెదురు ఉత్పత్తుల పరిశ్రమ) ను ఆమె ప్రారంభించారు. ముందుగా గ్రామానికి చేరుకున్న డైరెక్టర్ ఆఫ్ జనరల్ ను గ్రామస్తులు మేళతాళాలతో, పూల వర్షంతో ఘన స్వాగతం పలికారు. గ్రామంలో ప్రదర్శనగా వెళ్లి పరిశ్రమను ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.అటవీ ప్రాంతంలో ఉన్న ఆదివాసీలు అటవీ ఉత్పత్తులపై ఆధారపడి జీవిస్తుంటారు. ముఖ్యంగా అటవీ ప్రాంతంలో దొరికే ఎదురు బొంగు ద్వారా వస్తువులు తయారు చేసేందుకు. ఓ పరిశ్రమలు నెలకొల్పాలని ప్రయత్నించడం తనను ఎంతగానో సంతృప్తిని ఇచ్చిందన్నారు. ఒకప్పుడు పెద్ద పెద్ద కంపెనీలకు మాత్రమే బోర్డు సభ్యులు ఉండేవారని. నేడు చిన్న పరిశ్రమల ద్వారా ఆదివాసీలు కూడా బోర్డు సభ్యులుగా ఏర్పడటం ద్వారా వారి జీవన విధానం అభివృద్ధి బాటలో పయనిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అన్ని వర్గాల ప్రజలు సైతం సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చందాలన్నారు. ఈ కార్యక్రమంలో అభివృద్ధి ఏజెన్సీ సంస్థ చైర్మన్ నేతాజీ, (ఎన్ఐ- ఎం ఎస్ ఎంఈ) సంస్థ చైర్మన్ సూర్య ప్రకాష్,ప్రకృతి సంస్థ చైర్మన్ జయశ్రీ, ఫారెస్ట్ రేంజ్ అధికారి ఎల్లయ్య, ఎంపీపీ బానోత్ పార్వతి,సర్పంచ్ పూసం వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ బొర్రా లలిత, చంద్రుగొండ బ్యాంబో క్లస్టర్ ప్రెసిడెంట్ వీసం నాగభూషణం,ఉమ్మడి జిల్లా ఇన్కమ్ టాక్స్ అధికారి పోడియం బాలరాజు,ఉమ్మడి ఖమ్మం జిల్లా లయన్స్ క్లబ్ అధ్యక్షులు రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దారం గోవిందరెడ్డి, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు బొర్రా సురేష్, నియోజకవర్గ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ సర్దార్,జిల్లా మైనార్టీ నాయకులు ఫజల్ బక్స్,కృష్ణయ్య,కొదుమూరి సత్యనారాయణ,కన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (11-01-24)fFF_times of varha main (13-2).qxd 1/11/2024 7:04 AM Page 3



టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
11-01-2024



# తస్మాత్ జాగ్రత్త...

**సంక్రాంతికి ఊరెళ్తున్నారా.. జరభద్రం!!**

**అప్రమత్తంగా ఉండాలంటున్న పోలీసులు..**

**కొత్తవారి కదలికలపై సమాచారం అందించాలి..**

**కాలనీల్లో, ఇంటి పరిసరాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు శ్రేయస్కరం...**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

సంక్రాంతి పండుగ పిల్లలకు సెలవులుండటంతో చాలా మంది ప్రయాణాలు చేస్తారు. ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు. ఊళ్లకు వెళ్లే వారు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. సంక్రాంతి పండుగ దృష్ట్యా చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని, ప్రజలను అప్రమత్తం చేస్తున్నామన్నారు.

**సంక్రాంతికి ఊరెళ్లే వారికి తగు సూచనలు..**

సైబరాబాద్ కమీషనరేట్లో పోలీసులు నిఘానేత్రం కింద ప్రజలు, కార్పొరేట్ కంపెనీల సీఎస్ఆర్ సహకారంతో ఇప్పటికే సీసీటీవీ లను ఇన్ స్టాల్ చేశారు. తద్వారా ఎన్నో సంచలనాత్మక నేరాలను ఛేదించారు. ప్రజలు తమ కాలనీలు, ఇళ్లు, పరిసరాలు, షాపింగ్ మాళ్లలో సీసీ కెమెరాలు అమర్చుకోవాలి, ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్ వేయాలి గ్రామాలకు వెళ్లే వారు ఇంట్లో ఏదో ఒక గదిలో లైటు వేసి ఉంచాలి. మీరు ఇంట్లో లేనప్పుడు ఇంటి ముందు చెత్త చెదారం, న్యూస్ పేపర్స్పాలప్యాకెట్లు జమ కానివ్వకుండా చూడాలి, విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదు. ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమం. ఇంటి డోర్కు సెంట్రల్ లాకింగ్ సిస్టంను ఏర్పాటు చేసుకోవడం సురక్షితం. సాధారణంగా సరైన భద్రతా ప్రమాణాలు పాటించని ఇండ్లు, చీకటి ప్రదేశం, పాత గ్రిల్స్, బలహీనమైన తాళాలు ఉన్న ఇండ్లలో దొంగలు పడే అవకశాలు ఎక్కువగా ఉంటాయి. ఈ క్రమంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి, కొత్త వ్యక్తుల కదలికలపై ప్రత్యేక దృష్టి సారించాలి. ప్రజలు నిరంతరం పోలీసులతో సమన్వయంగా సహకరిస్తే చోరీలను నియంత్రించడం చాలా సులభం.
అనుమానిత వ్యక్తుల కదలికలను గమనించి, పోలీసులకు సమాచారం ఇవ్వాలి. నమ్మకమైన సెక్యూరిటీ గార్డులను, వాచ్ మెన్ల ను మాత్రమే నియమించుకోవాలి. ఎప్పుడు కూడా స్థానిక పోలీసు స్టేషన్ నెంబర్ దగ్గరుంచుకోవడం మంచిది.
సోషల్ మిడియాలో మీరు బయటికి వెళ్ళే విషయాన్ని ఇతరులకు షేర్ చేయడము మంచిది కాదు. దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా, ఫోన్ నెంబర్ను సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు తెలపాలి. అనుమానాస్పద, కొత్త వ్యక్తుల కదలికలపై 100 డయల్ లేదా సైబరాబాద్ పోలీసు వాట్సాప్ నెంబర్ 9490617444 కు సమాచారం ఇవ్వాలి..

## నాణ్యమైన మిర్చిని అమ్మకానికి తెచ్చి మంచి ధర పొందాలి



**అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్**

టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

మిర్చి రైతులు నష్టపోకుండా చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. బుధవారం అదనపు కలెక్టర్ ఖమ్మం వ్యవసాయ మార్కెట్ ను సందర్శించి మిర్చి కొనుగోళ్లు పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, మిర్చి ధర తగ్గకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రైతులు సరియైన తేమ, నాణ్యమైన మిర్చిని అమ్మకానికి తెచ్చి మంచి ధర పొందాలన్నారు. జిల్లాలో 2023-24 సంవత్సరంలో ఉద్యానవన శాఖ అంచనా ప్రకారం రైతులు 92,274 ఎకరాల్లో మిర్చి సాగుచేసినట్లు, 23,06,860 క్వింటాళ్ల మిర్చి దిగుబడి రానున్నట్లు ఆయన అన్నారు. ఇంతవరకు మార్కెట్ కమిటీల ద్వారా 66,840 క్వింటాళ్ల మిర్చి కొనుగోలు చేసినట్లు ఆయన తెలిపారు. నాణ్యమైన మిర్చి తెచ్చే విధంగా అధికారులు, రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సందర్భంగా పిడి ఎంఐపి రమణ, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీమ్, వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి బజారు, అధికారులు తదితరులు ఉన్నారు

## బాధను దిగమింగి.... ధైర్యం చెప్పా...!

**- ఇందిరమ్మ రాజ్యంలో నిరుద్యోగ యువతకు భవిష్యత్తు**

**- ప్రసంగం మధ్యలో భావోద్వేగానికి గురైన పొంగులేటి**

**- రైట్ చాయిస్ ఆత్మీయ అభినందన సభలో మంత్రి శ్రీనివాసరెడ్డి**



టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

గత ఏడాది ఇదే సమయంలో గత ప్రభుత్వం నాతో పాటు నన్ను నమ్ముకున్న వాళ్ళను అనేక ఇబ్బందులకు, అవమానాలకు గురిచేసింది.ఆ సమయంలో నా అనుచరులందరికి నన్ను కలిసిన సమయంలో బాధను దిగమింగి.వారికి ధైర్యం చెప్పా... నా బాధను కూడా వ్యక్త పరిస్తే ఎక్కడ నా వాళ్ళు ఇబ్బంది పడతారోననే ఉద్దేశ్యంతో ఒంటరిగా కూర్చొని కన్నీళ్లు పెట్టుకున్నానంటు.... గతాన్ని గుర్తుచేసుకుని రైట్ చాయిస్ అకాడమీ చైర్మన్ మెండెం కిరణ్ కుమార్ అధ్వర్యంలో జరిగిన ఆత్మీయ అభినందన వేడుక సభలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి భావోద్వేగానికి లోనయ్యారు. ఖమ్మంలోని భక్తరామదాసు కళాక్షేత్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.గత ప్రభుత్వంలో నిరుద్యోగ యువత వివక్షతకు గురయ్యారని..నిరుద్యోగులు అందరూ కలసి ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నారన్నారు. మా ప్రభుత్వం ఈ ఏడాది రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేయబోతున్నామని.. టీ ఎస్ పి ఎస్ సి ప్రక్షాళనకు మొదటి అడుగు పడిందన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో అన్ని వర్గాల వారికి న్యాయ్యం జరుగుతుందని హామీ ఇచ్చారు.పొంగులేటి రాజకీయ ప్రస్థానం పై లఘు చిత్ర ప్రదర్శన రాజకీయాల్లోకి వచ్చింది మొదలు... మంత్రి వరకు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రస్థానాన్ని లఘుచిత్రం రూపంలో ప్రదర్శించారు. ఈ డాక్యుమెంటరీ రూపకర్త రైట్ చాయిస్ అకాడమీ చైర్మన్ మెండెం కిరణ్ కుమార్ ను పొంగులేటితో పాటు పలువురు అభినందించారు. ఈ సందర్భంగా రైట్ చాయిస్ అకాడమీ ఆధ్వర్యంలో గతేడాది నిర్వహించిన నిరుద్యోగుల సదస్సు నుంచే బీఆర్ఎస్ ప్రజా వ్యతిరేక విధానాలపై తాను గళం వినిపించిన విషయాన్ని పొంగులేటి గుర్తు చేసుకున్నారు.

## భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్**



టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

ఖమ్మం జిల్లాలో చేపడుతున్న ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సీతారామ లిఫ్ట్ ఇర్రిగేషన్ ప్రాజెక్ట్, శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్, బుగ్గవాగు సాగు నీటి ప్రాజెక్టుల భూసేకరణపై కలెక్టర్, ఇర్రిగేషన్, రెవిన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రాజెక్ట్ ల పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. సీతారామ లిఫ్ట్ ఇర్రిగేషన్ ప్రాజెక్టు పాలేరు లింక్ కాల్వ క్రింద చేపట్టాల్సిన 1717.35 ఎకరాలకు గాను, 1570 ఎకరాల భూసేకరణ పూర్తి చేసి అవార్డ్ పాస్ చేయడం జరిగిందన్నారు. శ్రీరామ్ సాగర్ ప్యాకేజి-53, ప్యాకేజి-54 గాను ఖమ్మం జిల్లా పరిధిలో ఇంకనూ 34.20 ఎకరాల భూసేకరణ పూర్తి చేయవలసి వున్నదన్నారు. ఇట్టి భూసేకరణ పనులు పూర్తి చేసి, పాలేరుకు గోదావరి జలాలను తరలించేందుకు చర్యలు వేగవంతం చేయాలన్నారు. సత్తుపల్లి ట్రంక్ కాల్వకు గాను 325.30 ఎకరాల భూసేకరణ పూర్తి చేసి అవార్డ్ పాస్ చేశామన్నారు. మున్నేరు ప్రొటెక్షన్ వాల్ నిర్మాణ నిమిత్తం వ్యవసాయ, వ్యవసాయేతర భూమి ఎంత సేకరించాలో నివేదిక సమర్పించాలన్నారు. వ్యవసాయేతర భూమిని గజాల్లో, వ్యవసాయ భూమిని ఎకరాల్లో చూపాలన్నారు. ఇర్రిగేషన్, రెవిన్యూ అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రక్రియ త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. ఈ సందర్భంగా రైతులకు చెల్లించాల్సిన పరిహారము గ్రామముల వారీగా సమీక్ష చేశారు. త్వరితగతిన అవార్డ్ పూర్తిచేసి, పనులను వేగవంతం చేయాలని కలెక్టర్, ఇర్రిగేషన్ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఇర్రిగేషన్ సిఇ విద్యాసాగర్, డిప్యూటీ సిఇ ధన్ కుమార్ రెడ్డి, ఎస్ఇలు ఆనంద్, శ్రీనివాస రెడ్డి, ఆర్డీవోలు జి. గణేష్, అశోక్ చక్రవర్తి, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, ఇర్రిగేషన్ ఇఇలు, కలెక్టరేట్ భూసేకరణ విభాగ పర్యవేక్షకులు రంజిత్, ఇర్రిగేషన్, రెవిన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యకు నైపుణ్యం ఉంటే కొలువుల ప్రపంచంలో సింహద్వార స్వాగతం ఖాయం

**ఖమ్మం జిల్లా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ రమేష్ బాబు**

టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం








అర చేతిలో "విశ్వ" విద్యాలయం. పరు గులు పెట్టే మానవ ప్రపంచానికి ఎప్పుడూ తొందరే. ఎంతటి విద్యా వంతులు అయినా "నైపుణ్యం" ముఖ్యం. విద్యకు నైపుణ్యం ఉంటే కొలువుల ప్రపంచంలో సింహద్వార స్వాగతం ఖాయమని ఖమ్మం జిల్లాడిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ రమేష్ బాబు అన్నారు.తెలంగాణ ప్రభుత్వం స్వయం ఉపాధికి నైపుణ్యాభివృద్ధికి వివిధ కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నారు. సెట్విన్ మరియు తెలంగాణ భవన నిర్మాణ కార్మిక శాఖ సంయుక్తంగా కార్యాచరణ రూపొందించి అమలు చేస్తున్నారు. 46 కోర్సుల్లో యాప్ ద్వారా ఉచిత ఆన్లైన్ శిక్షణ తో పాటు స్వయం ఉపాధి అవకాశాలను అందిస్తుంది. ఉచిత ఆన్లైన్ శిక్షణకు సెట్విన్ మరియు తెలంగాణ భవన నిర్మాణ కార్మిక శాఖ వారితో కలిసి యస్.ఆర్ బి జీ ఎన్ ఆర్ గవర్నమెంట్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల లో బుదవారం ఖమ్మం జిల్లా లో నమోదై ఉన్నా కార్మికుల పిల్లలకు ఉచిత కెరీర్ గైడెన్స్ తో పాటు రెజ్యూమ్ ప్రిపరేషన్ వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఖమ్మం జిల్లా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ రమేష్ బాబు ,అసిస్టెంట్ కమినిష్నర్ ఆఫ్ లేబర్ ఆఫీసర్ సి వెంగమ్మ, అసిస్టంట్ లేబర్ ఆఫీసర్ పీ.వి.కే శాస్త్రీ లు విద్యార్థుల భవిషత్ గురించి మాట్లాడారు కాలేజి ప్రినిస్పల్ ఎండి. జాకీర్ఉల్లా పాల్గొని విద్యార్థిని విద్యార్థులతో సంస్థ ఉచితంగా ఇచ్చే విద్యా కోర్సులను వినియోగించుకొని మంచి భవిష్యత్తు పొందాలని విద్యార్థిని విద్యార్థులకు సూచిస్తూ ప్రసంగించినారు, పరస్పరం చర్చించుకున్నారు. ఈ కార్యక్రమములో కోఆర్డినేటర్ యు నాగేశ్వరావు, ప్రాజెక్టు లీడ్స్ సాదిక్ , జి సూరిబాబు పాల్గొని 190 మంది విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు.

## హరినామ సప్తహాలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రవీందర్ రెడ్డి....



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

పల్లెలన్నీ పచ్చని పంటలతో కళకళలాడుతూ అందరూ ఈ నూతన సంవత్సరం సుభిక్షంగా ఉండాలని బాన్సువాడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే, ఏనుగు రవీందర్ రెడ్డి ఆ భగవంతుని ప్రార్థించారు. బుధవారం ఆయన బీర్కూరు మండల కేంద్రంలో శ్రీవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో జరుగుతున్న హరినామ సప్త కార్య క్రమంలో పాల్గొని భక్తులతో కలిసి కొద్దిసేపు కీర్తనలు చేశారు. అనంతరం ఆయన భక్తులను నిర్దేశించి మాట్లాడుతూ హరినామ సప్త,శివనామ సప్త,బాన్సువాడ,జుక్కల్, నియోజకవర్గంలో పాండురంగ భక్తులు నిర్వహించడం ఇది ఎంతో గ్రామాలకు శుభసూచకమని మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. సప్త చేయడం వల్ల గ్రామాలలో ప్రశాంత వాతావరణం నెలకొంటుందని అని ఆయన తెలిపారు.ఏ గ్రామంలో భగవంతుడు పూజించబడతాయో ఆ గ్రామాలు సుభిక్షంగా ఉంటాయని అన్నారు.బాన్సువాడ నియోజకవర్గ ప్రజ లందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆ పాండురంగ నీ వేడు కున్నారు.ఆయన వెంట కాంగ్రెస్ సీనియర్ నాయకులు బసవరాజ్, చందు, య మ రాములు, సానిపు గంగారం,సాహెబ్రావ్, కృష్ణారెడ్డి, మురళి, క్యా కప్పా, అప్సర్ ,రషీద్, రఫీ, తదితరులు, ఉన్నారు.

## ట్రాక్టర్ యజమానులు రూల్స్ తప్పనిసరిగా పాటించాలి

**- ట్రాక్టర్ వెనుక భాగంలో తప్పనిసరిగా రేడియం స్టిక్కర్ వేయాలి**

**- జూలూరుపాడు సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ ఎం శ్రీనివాసరావు**



టైమ్స్ అఫ్ వార్త చంద్రుగొండ

ట్రాక్టర్ యజమానులు తప్పనిసరిగా రవాణా రూల్స్ ను పాటించాలని జూలూరుపాడు సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ ఎం శ్రీనివాసరావు అన్నారు. బుధవారం చంద్రుగొండ పోలీస్ స్టేషన్ ఆవరణలో ట్రాక్టర్ యజమానులకు రవాణా రూల్స్ పై అవగాహన కల్పించారు.ప్రతి ట్రాక్టర్ యజమాని ట్రాక్టర్ వెనుక భాగంలో ఉండే ట్రక్కులకు ఎల్లో, రెడ్,కలర్ కు సంబంధించిన రేడియం స్టిక్కర్లను వేయాలన్నారు.రాత్రి సమయాల్లో ట్రాక్టర్ ట్రక్కులు ఎక్కడ నిలిపినా కూడా వచ్చి పోయే వాహనాలకు తెలిసే విధంగా ఈ స్టిక్కర్లు అంటించాలన్నారు.అలాగే వెనుక భాగంలో డేంజర్ లైట్లు కూడా తప్పనిసరిగా ఉండేలా చూసుకోవాలన్నారు.ముఖ్యంగా ట్రాక్టర్ యజమానులు రాత్రి సమయాల్లో ట్రక్కులను మెయిన్ రోడ్డు పక్కన పార్కింగ్ చేయరాదన్నారు.రాత్రి సమయాల్లో జరుగుతున్న ప్రమాదాల్లో ఎక్కువగా ట్రాక్టర్ల వల్లే జరుగుతున్నాయన్నారు.దీనిని దృష్టిలో పెట్టుకొని జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు సర్కిల్ పరిధిలో ఉన్న అన్ని ట్రాక్టర్లకు రేడియం స్టిక్కర్లు వేయడం జరుగుతుందన్నారు.అలాగే ఎవరైనా రేడియం స్టిక్కర్లు వేయించుకోకుండా తిరిగితే అట్టి వారిపై కూడా చర్యలు కూడా తీసుకోబడతాయన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్ స్పెక్టర్ మాచినేని రవి,పోలీస్ సిబ్బంది ట్రాక్టర్ యజమానులు పాల్గొన్నారు.

## నెహ్రూ యువ కేంద్ర ఖమ్మం వారి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఉపన్యాస పోటీలు

**జిల్లా స్థాయి విజేత కుమారి యాద లావణ్య**



టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

జిల్లా యువ అధికారి అన్వేష్ చింతల ఆదేశాల మేరకు అకౌంట్స్ అండ్ ప్రోగ్రాం అధికారి కమరతపు భానుచందర్ ప్రోత్సాహంతో మై భారత్-వికసిత్ భారత్ ఏ2047 అనే అంశంపై కవిత మెమోరియల్ డిగ్రీ కళాశాల,ఖమ్మం నందు ఉపన్యాస పోటీలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా విచ్చేసిన కేంద్ర సాహిత్య అకాడమీ మెంబర్ శ్రీ బెల్లంకొండ ప్రసేన్,హిందీ అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీమతి కే పద్మారాణి,అసిస్టెంట్ ప్రొఫెసర్ బయో కెమిస్ట్రీ అజయ్ కుమార్లు చైతన్య పోటీలో పాల్గొన్న యువతకు తమ అమూల్యమైన సందేశాన్ని అందించి,ఉపన్యాస పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన కుమారి యాద లావణ్యను జిల్లా స్థాయి విజేతగా ప్రకటించారు.ఈ కార్యక్రమానికి సహకరించినందుకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి.రమణ,కళాశాల ఎన్ఎస్ఎస్ పిఓ లక్ష్మణ్,టి.వంశీ ప్రియ లకు నెహ్రూ యువ కేంద్ర ఖమ్మం ధన్యవాదాలు తెలిపింది.

## ఏపీఎస్ ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

సంక్రాంతి సమీస్తున్న వేళ పండగలాంటి వార్త చెప్పింది ఏపీఎస్ ఆర్టీసి. సంక్రాంతికి సొంత ఊళ్లకు వెళ్లేవారి కోసం ప్రత్యేక బస్సులు నడుపుతోందన్నారు.పండుగకు ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులను సిద్ధం చేశారని, ఈ స్పెషల్ బస్సుల్లో కూడా సాధారణ ఛార్జీలే ఆర్టీసీ వసూలు చేయనున్నారని తెలిపారు. జనవరి 18 వరకూ ప్రత్యేక బస్సులు నడవనున్నామని తెలిపారు. సంక్రాంతికి 3,225 ప్రత్యేక బస్సులు నడపనున్నాయని, పండుగ రద్దీ దృష్ట్యా పొరుగు రాష్ట్రాలకూ ప్రత్యేక బస్సులు ఆర్టీసీ నడుపుతున్నట్టు చెప్పారు ఆర్టీసీ వెబ్సైట్, టికెట్ బుకింగ్ కేంద్రాల్లో అడ్వాన్స్ రిజర్వేషన్ బుకింగ్ సదుపాయం కల్పించామన్నారు. రానుపోను టిక్కెట్లు బుక్ చేసుకున్నవారికి 10 శాతం రాయితీ సౌకర్యం ఆర్టీసీ కల్పించనున్నాడని చెప్పారు.

# రాబోయే పార్లమెంటు ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలి

టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి



రాబోవు పార్లమెంటు ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించవలసినదిగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కోరారు. బుధవారం తన ఛాంబర్ లో వివిధ రాజకీయ పార్టీలతో స్పెషల్ సమ్మరి రివిజన్ పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఎన్నికలకు ముందు అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదుకు అవకాశం కల్పిస్తూ భారత ఎన్నికల సంఘం స్పెషల్ సమ్మరి రివిజన్ నిర్వహిస్తుందని అన్నారు. ఫిబ్రవరి 8 న తుది ఓటరు జాబితా ప్రకటించ బడుతుందని, ఆలోగా కొత్తగా ఓటరు నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపులకు ఒక మాసం అవకాశముందన్నారు. ఆ తరువాత కూడా నామినేషన్ రోజు వరకు ఓటరు నమోదుకు అవకాశమున్న అనుబంధ జాబితా వెలువడుతుందని, కాబట్టి ఇదే అవకాశంగా ప్రతి పోలింగ్ బూతు స్థాయిలో ఏజెంట్ లను నియమించి ముసాయిదా ఓటరును పరిశీలించి అభ్యంతరాలు ఉంటె తెలుపవలసినదిగా కోరారు. ఇటీవలే శాసనసభ ఎన్నికలు ముగిసిన దరిమిలా ప్రజలకు పోలింగ్ కేంద్రాలపై ఒక స్పష్టమైన అవగాహన ఉందని, కాబట్టి పార్లమెంటు ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రాల మార్పులు చేపట్టవద్దని ఎన్నికల సంఘం సూచిందని, మన జిల్లాలో ఒక్కో పోలింగ్ కేంద్రంలో 1450 మంది ఓటర్లకు మించి లేనందున యధావిధాగా పేట పోలింగ్ కేంద్రాలలోనే ఎన్నికలు నిర్వహింపబడతాయని స్పష్టం చేశారు. గత శాసన సభ ఎన్నికల సందర్భంగా గుర్తించిన అంశాలను పరిగణలోకి తీసుకొని డూప్లికేట్ ఓటర్లను, చనిపోయిన ఓటర్లను, సిమిలర్ ఫోటో ఎంట్రీ, డెమోగ్రాఫికల్ సిమిలర్ ఎంట్రీ ఓటర్లను గుర్తించామని, వారికి స్పీడ్ పోస్ట్ ద్వారా నోటీసులు ఇచ్చి తొలగిస్తామన్నారు. వివిధ పోలింగ్ కేంద్రాలలో ఉన్న ఒకే కుటుంబం వారు బయటి వెళ్ళారా, ఉన్నారా గుర్తించి వారి అంగీకారంతో ఈ నెలాఖరు నాటికి ఒకే పోలింగ్ కేంద్రానికి షిఫ్ట్ చేయుటకు బూతు స్థాయి అధికారులు సమాయత్తంతో పనిచేస్తున్నారని కలెక్టర్ తెలిపారు. ఈ నెల 20, 21 తేదీలలో స్పెషల్ క్యాంపైన్ నిర్వహిస్తున్నామని, ల్పోలింగ్ కేంద్రాలలో బూతు స్థాయి అధికారులు అందుబాటులో ఉంటారని, నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపులకు నిర్ణీత ఫారాలలో దరఖాస్తు చేసుకునేలా చోడాలని, వాయేటన్నింటిని ఫిబ్రవరి 2 లోగా పరిష్కరించి 8 న తిది ఓటరు జాబితా విడుదల చేస్తామని అన్నారు. ముసాయిదా ఓరు జాబితా ప్రకారం జిల్లాలో 3,29,005 మంది పురుషులు, 3,48,112 మంది మహిళలు, 34 మంది థర్డ్ జెండర్ ఓటర్లున్నారని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల వేళ అభ్యర్తులు ప్రచార నిమిత్తం ఉపయోగించే టెంట్ సామాగ్రి, లౌడ్ స్పీకర్ లైటింగ్,వాహనాలు, క్రాకర్లు, డెకరేషన్ మెటీరియల్, ఫ్లెక్సీలు, పోస్టర్లు , కరపత్రాలు తదితర వాటికి నిర్ధారించిన రేట్ కార్డు జాబితాను రాజకీయపార్టలకు అందజేశారు. ప్రచారం సందర్భంగా ఒక ఎల్.ఈ.డి. స్క్రీన్ తో ఉపయోగిస్తున్న వాహనానికి 4,500 అద్దె, ప్రతి అదనపు ఎల్.ఈ.డి. స్క్రీన్ ఏర్పాటుకు అదనంగా వేయి చొప్పున ధర నిర్ధారించిన వాటికి రాజకీయ పార్టీలు సమ్మతి తెలిపాయి. ఈ సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు జూకంటి ప్రభాకర్ రెడ్డి, మదన్ లాల్ జాదవ్, అవధూత నరేందర్, కాసిం అలీ, బాలరాజ్, అనిల్ కుమార్, ఎలక్షన్ సుపీరింటెండెంట్ అనిల్ కుమార్, ఎన్నికల సిబ్బంది జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.బి. ఐ.టి.లో టాస్క్ ద్వారా ఆటోకాడ్ పై శిక్షణ

టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

ఖమ్మం ఎస్.బి. ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాల బిటెక్ మూడవ సంవత్సరం విద్యార్థులకు బుధ వారం టాస్క్ ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంస్థ టెక్నికల్ ట్రైనర్ ఎన్. షాజు కుమార్ హాజరై విద్యార్థులకు శిక్షణ నిచ్చారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ త్రీడి డిజైనింగ్, బిల్డింగ్ ప్లాన్, కంప్యూటర్ ద్వారా డిజైన్, ఇంజనీరింగ్ డ్రాయింగ్, బిల్డింగ్ అంచనా ఎలా వేయాలి అనే తదితర అంశాలపై శిక్షణ నిచ్చారు. అనంతరం కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు జీవితంలో స్థిరపడేందుకు ఇటువంటి కార్యక్రమాలు భవిష్యత్ లో కూడా నిర్విరామంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ శిక్షణ వల్ల సివిల్ ఫీల్డ్ లో డిజైనింగ్ కంపెనీ లతో పాటు పలు కంపెనీలలో ఉద్యోగాలు పొందవచ్చని తెలిపారు. మూడు రోజుల పాటు జరిగే ఈ శిక్షణ ను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు వృద్ధి లోకి రావాలని ఆకాంక్షించారు. కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డా. జి. ధాత్రి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తులో వృద్ధి లోకి వచ్చేందుకు ఇటు వంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించేందుకు యాజమాన్యం సిద్దంగా ఉందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. రాజ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు పలు అంశాలలో శిక్షణ ఇచ్చేదుకు యాజమాన్యం పలు బహుళ జాతి కంపెనీల తో ఒప్పందం కుదుర్చు కుందని తెలిపారు. విద్యార్థులు ఇటువంటి కార్య క్రమాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్య క్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. కె. అమిత్ బిందాజ్, ఎక డమిక్ డైరెక్టర్లు గంధం శ్రీనివాస రావు, డా. ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డా. జె. రవీంద్రబాబు, డా. ఎన్. శ్రీనివాసరావు, టి.పి.ఓ. ఎన్. సవిత తదితరులు పాల్గొన్నారు

## డిసిసిబి 2024 నూతన క్యాలెండర్, డైరీ ని ఆవిష్కరించిన చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త ‌ బాన్సువాడ:

నిజామాబాద్ జిల్లా కేంద్రంలో నిజామాబాద్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకులో డీసీసీబీ 2024 నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని పాలక వర్గ సభ్యులతో కలిసి ఆవిష్కరించిన ఉమ్మడి నిజామాబాద్ జిల్లా డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి. ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో డైరెక్టర్లు చంద్రశేఖర్‌రెడ్డి,సాయి కుమార్,శరత్,శాంతిశ్వర్ పటేల్,భూమన్న,లింగయ్య, మోతీ లాల్, శంకర్, ఆనంద్ తోపాటు నాబార్డ్ డీడీఎం ప్రవీణ్ కుమార్,నిజామాబాద్,కామారెడ్డి జిల్లాల డి ఎఓ సింహాచలం,బ్యాంకు సీఈఓ నాగభూషణం, డీజీఎంలు,ఏజీఎంలు,సిబ్బంది,తదితరులు, పాల్గొన్నారు.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో యువజన వారోత్సవాలు



టైమ్స్ ఆఫ్ వార్త ‌ బాన్సువాడ:

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ బాన్సువాడ శాఖ ఆధ్వర్యంలో బుధవారంవిలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా కన్వీనర్ శ్రీకాంత్ మాట్లాడుతూ బాన్సువాడ నియోజకవర్గంలో గల ప్రభుత్వ ప్రైవేటు జూనియర్ కళాశాలలో ప్రభుత్వ , కళాశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు చదువుతోపాటు ఆటలలో రాణించడం కొరకు జనవరి 12 స్వామి వివేకానంద, జనవరి 23 నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిల సందర్భంగా ఎబివిపి యువజన వారోత్సవాలను జనవరి 18న ప్రారంభం అయి జనవరి 19 తేదీలలో ప్రభుత్వ కళాశాల నందు ఆట పోటీలను నిర్వహించడం జరుగుతుంది. ఏబీవీపీ నిర్వహించే పోటీలు ,క్రికెట్ ఖో ఖో. వ్యాసరచన, డ్రాయింగ్ కాంపిటీషన్స్ జూనియర్ స్థాయిలలో వేరువేరుగా ఆట పోటీలు నిర్వహించి గెలిచినటువంటి విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను ఇవ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి హనుటేజ్ జోనల్ ఇంచార్జి సుభాషిచంద్రబాస్, జశ్వంత్, నాగేష్, ఆనంద్, అభిషేక్, అభితేజ్, గణేష్, అజయ్, హన్మాండ్లు, తదితరులు, పాల్గొన్నారు.

## శబరిమలై దర్శనానికి బయలుదేరిన అయ్యప్పలు



టైమ్స్ ఆఫ్ వార్త ‌ బాన్సువాడ:

బాన్సువాడ అయ్యప్పస్వామి సన్నిదానం నుండి మాలధారణ స్వాములు బుధవారంఆలయ గురుస్వాములతో ఇరుముడి కట్టుకున్నారు. ఆలయ వ్యవస్థాపక గురుస్వాములు బెజుగం శంకర్ గురుస్వామి, కొత్తకొండ భాస్కర్ గురుస్వామి, ఆలయ అధ్యక్షుడు ముదిరెడ్డి విఠల్ రెడ్డి, సీనియర్ గురుస్వాములు మామిడ్ల రాజు గురుస్వామి, పిన్నూరి మల్లికార్జున్ గురుస్వామి, ర్యాల విఠల్ రెడ్డి లు మారదర్శకం చేయగా మామిళ్ల నాగరాజు గురు స్వామి ఆధ్వర్యంలో 8 మంది స్వాములు ఇరుముడి లు కట్టుకుని శబరిమల యాత్ర కు బయలుదేరారు. అంతకుముందు ఆలయంలో ఆలయ అర్చకులు జపాల పాండురంగ శర్మ, సావేల పురుషోత్తమ శర్మ, శ్యామ్ రావ్ కులకర్ణి ల అర్చకత్వంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు మరియు పడి పూజ నిర్వహించారు. మధ్యాన్నం ఆలయ అర్చకులు జపాల పాండురంగ శర్మ తో పాటు ఆయన శిష్య బృందం ఇరుముడి స్వాముల కు, వారి కుటుంబాలకు, ఆలయానికి వచ్చిన భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## శబరిమల బయలు దేరిన అయ్యప్ప స్వాములు



టైమ్స్ అఫ్ వార్త రాజంపేట

మండలంలోని తలమడ్ల గ్రామంలో మంగళవారం శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో ఇరుముడి కట్టుకొని అయ్యప్ప స్వాములు బయలుదేరారు. గత 41 రోజులుగా మండల దీక్ష చేసిన అయ్యప్పలు ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామంలో పలువురు భక్తుల దగ్గర కానుకలు స్వీకరించారు. అనంతరం గురు స్వాములు రాజేంద్ర ప్రసాద్, భాస్కర్ గౌడ్, శ్రీకాంత్ స్వాముల ఆధ్వర్యంలో యశ్వంత్, సాయి రెడ్డి, రాజు, రవీందర్ గౌడ్, అనిల్, మణి స్వాములు ప్రత్యేక వాహనంలో శబరిమల బయలు దేరారు

## డిగ్రీ కళాశాలని సందర్శించిన జుక్కల్ ఎమ్మెల్యే.



టైమ్స్ ఆఫ్ వార్త- -బిచ్కుంద.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల బిచ్కుందలో జుక్కల్ నియోజకవర్గ శాసనసభ్యులు తోట లక్ష్మీ కాంతారావు సందర్శించడం జరిగింది. కళాశాలలోని వసతులను,కోర్సుల వివరాలను, విద్యార్థుల సంఖ్యను ప్రిన్సిపల్ ప్రొఫెసర్ చంద్రముఖర్జీ గారిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇంజనీరింగ్ కోర్స్ లతోనే కాకుండా డిగ్రీ కోర్సులతో అవకాశాలు ఉంటాయని వివరించారు. జుక్కల్ నియోజక వర్గంలోని విద్యార్థిని విద్యార్థులకు విదేశాలలో ఉన్నత విద్య అభ్యసించాలనుకునే వారికి ప్రోత్సహిస్తానని తెలిపారు. కళాశాల అధ్యాపక బృందం ఎమ్మెల్యే గారిని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల సీపీడీసీ మెంబర్ మల్లికార్జున అప్ప శెట్కార్ మరియు విట్టల్ రెడ్డి, స్థానిక ప్రజాపతినిధులు,కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. టి. శ్రీనివాస్ మరియు అకాడమిక్ కోఆర్డినేటర్ ఎం. చంద్రశేఖర్ మరియు అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన దరఖాస్తుల ఎంట్రీ తీరును పరిశీలించిన రీజినల్ డైరెక్టర్ నరసింహారెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త ‌ బాన్సువాడ:

బాన్సువాడ మున్సిపల్ కార్యాలయం ఆవరణలో కొనసాగుతున్న ప్రజా పాలన దరఖాస్తుల ఎంట్రీ పనితీరును బుధవారం స్పెషల్ ఆఫీసర్ రీజినల్ డైరెక్టర్ నరసింహారెడ్డి పరిశీలించారు. దరఖాస్తుల ఎంట్రీ తీరునుపై ఆపరేటర్లకు పలు సూచనలు సలహాలు అందించారు. ప్రజలు అందించిన దరఖాస్తులన్నీ మిస్ కాకుండా జాగ్రత్తగా ఎంట్రీ చేయాలని సమద్ అధికారులకు సూచించారు. డాటా ఎంట్రీ ఆపరేటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. ఆయన వెంట బాన్సువాడ మున్సిపల్ కమిషనర్ రమేష్ కుమార్,సిబ్బంది మల్లికార్జున్ రెడ్డి,తదితరులు ఉన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూరు

భిక్కనూరు మండలంలో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద మల్లారెడ్డి సర్పంచ్ లక్ష్మీ రాజలింగం, తాసిల్దార్ శివప్రసాద్, ఆర్ డి ఓ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ గాల్ రెడ్డి,పలు గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు,నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు

## దేవునిపల్లి వ్యక్తి అదృశ్యం



టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని దేవునిపల్లి గ్రామానికి చెందిన తృప్తి వెంకటేష్ తండ్రి లక్ష్మన్, వయసు 32, తేది 08.01.2024 సోమవారం ఇంటిలో నుండి డ్యూటీ నిమిత్తం బయటకు వెళ్ళినాడు. ఇప్పటి వరకు తిరిగి రాలేదు. ఈ వ్యక్తి ఎవరికైనా కనిపిస్తే ఈ క్రింది ఫోన్ నంబర్లను సంప్రదించాలని దేవునిపల్లి ఎస్సై రాజు తెలిపారు. కామారెడ్డి సీఐ రూరల్ : 8712686148 ఎస్ఐ దేవునిపల్లి :8712686150.

## బతుకమ్మ టీవీ క్యాలెండర్ ఆవిష్కరణ



టైమ్స్ ఆఫ్ వార్త బీబీపేట - కామారెడ్డి

జిల్లాలోని బిబిపేట మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి చేతుల మీదుగా బతుకమ్మ టీవీ క్యాలెండర్ ఆవి ష్కరించారు. అనంతరం బీబీపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుతారి రమేష్ చేతుల క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమ ంలో బతుకమ్మ టీవీ నియోజకవర్గ రిపోర్టర్ శ్రీకాంత్,వివిధ పార్టీల ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## కాచాపూర్ లో క్రీడా పోటీలు




టైమ్స్ ఆఫ్ వార్త-భిక్కనూర్

బిక్కనూరు మండలం కాచాపూర్ గ్రామంలో స్మారక క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు వివేకానంద యూత్ ప్రతినిధులు తెలిపారు. గ్రామానికి చెందిన బండారి రంజిత్ కుమార్ స్మారక పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈనెల 13వ తేదీ నుండి 15వ తేదీ వరకు క్రికెట్, వాలీబాల్ పోటీలు కొనసాగుతాయని తెలిపారు. గ్రామాలకు చెందిన ఆసక్తిగల క్రీడాకారులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఎంట్రీ ఫీజు ₹100 రూపాలు నిర్వాహకులు తెలిపారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

గురువారం,
11-01-2024



# మండలంలో యథేచ్ఛగా వెలుస్తున్న అక్రమ వెంచర్లు

**అక్రమ వెంచర్లపై మండల అధికారులు కొరడ**
**అక్రమంగా వేసిన రోడ్లు పాతిన రాళ్లను తొలగించిన అధికారులు**
**ఎవరైనా ప్లాట్లు కొంటే చర్యలు తీసుకుంటామంటూ సదరు స్థలంలో హెచ్చరిక బోర్డు**





టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మండల కేంద్రం ఏటేటా విస్తరిస్తోంది. దీన్ని ఆసరా చేసుకొని మండలానికి ఇరువైపులా అక్రమ వెంచర్లు యథేచ్ఛగా వెలుస్తున్నాయి. ఇళ్ల ప్లాట్లకు వస్తున్న డిమాండ్ నేపథ్యంలో రియల్టర్లు ఎలాంటి నిబంధనలు పాటించకుండా వెంచర్లు చేసి ప్రజలకు విక్రయిస్తున్నారు. పంచాయతీరాజ్ చట్టానికి సైతం రియల్టర్లు తూట్లు పొడుస్తున్నారు. అరచేతిలో స్వర్గాన్ని చూపుతూ రియల్టర్లు కొనుగోలుదారులకు ప్లాట్లు విక్రయిస్తున్నారు. తీరా కొన్న తరువాత వెంచర్‌కు అనుమతి లేదని తెలుసుకొని వారు ఆవేదన చెందుతున్నారు. రియల్టర్లు చెప్పేది ఒకటి చేసేది మరోటిలా ఉంది. వెంచర్‌కు డీటీసీపీ అనుమతులు తీసుకున్నామని, అన్ని అనుమతులు ఉన్న ప్లాట్లు తక్కువ ధరకే విక్రయిస్తున్నామంటూ నమ్మబలుకుతున్నారు. ఇల్లు కట్టుకుంటే బ్యాంక్ లోన్ వస్తుందని చెబుతున్నారు. ప్లాట్లకు ఎల్లారెస్ వంటి చార్జీలేవీ కట్టనవసరం లేదని, రోడ్లు, నీటి వసతి, కరెంటు సదుపాయం వంటిని అన్నీ తామే కల్పిస్తామని చెప్పి బుట్టలో వేసుకుంటున్నారు. మండల అధికారులకు తెలియకుండానే ఈ తతంగం నడుపుతున్నరు. రావినూతల గ్రామం పంచాయతీ పరిధిలోని ప్రధాన రహదారి ఆర్ఓబి బ్రిడ్జి అనుకొని ఇటీవల ఓ కొత్త వెంచర్ వెలిసింది. అయితే ఈ భూమిని వ్యవసాయేతర భూమిగా మార్చుకొని డెవలప్ చేస్తున్నారు. అనుమతి లేకుండానే రోడ్లు, డ్రైనేజీ, రాళ్ళు పాతడం వంటి పనులు చకచకా చేస్తున్నారు. అధికారులు నిత్యం తిరిగే ఈ ప్రాంతంలోనే అక్రమంగా వెంచర్ చేస్తున్నా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వ్యక్తం కాగా బుధవారం మండల గిరిదావర్ గుగులోతు లక్ష్మణ్, మండల పంచాయతీ అధికారి వ్యాకరణ వెంకట సుబ్రమణ్య శాస్త్రి గ్రామపంచాయతీ కార్యదర్శి జొన్నలగడ్డ అశోక్ అక్రమ వెంచర్ని పరిశీలించి అక్కడ జరుగుతున్న పనులను అనుమతలు లేకుండా నిర్మిస్తున్న వెంచర్లు పాతిన రాళ్ళను, వేసిన రోడ్లను సైతం డోజర్ తో తొలగించారు. అయితే డీటీసీపీ నిబంధనల మేరకు వెంచర్లలో కల్పించాల్సిన సదుపాయలు మాత్రం కల్పించడం లేదు. డీటీసీపీ పేరు చెప్పుకొని అభివృద్ధి పనులు చేపట్టకుండానే ప్లాట్ల విక్రయాలు చేస్తున్నారు. అసలైతే డీటీసీపీ నిబంధనల ప్రకారం వెంచర్ మెయిన్ ఎంట్రెన్స్‌లో 60ఫీట్ల రోడ్డు కచ్చితంగా ఉండాలి. మిగతా చోట్ల 40ఫీట్లకు తగ్గకుండా రోడ్లు ఏర్పాటు చేయాలి. అలాగే తారు రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ, తగినన్ని ట్రాన్స్‌ఫార్మర్లు, స్ట్రీట్ లైట్లు, వెంచర్‌కు సరిపడ వాటర్ ట్యాంకులు, సంపు, సెప్టిక్ ట్యాంకు, పార్కు తదితర అభివృద్ధి పనులు తప్పక చేపట్టాల్సి ఉంటుంది. కానీ చాలా వెంచర్లలో పైన చెప్పిన వసతులు ఏవీ లేవు. నామ్‌కే వాస్తేగా రోడ్లు వేసి చేతులు దులుపుకుంటున్నారు. పరిగిలోని ఒకటి, రెండు తప్ప మిగతా పదుల సంఖ్యలోని వెంచర్లలో వాటర్ ట్యాంకు, సెప్టిక్ ట్యాంకులు సైతం నిర్మించలేదు.

**నిబంధనలకు తూట్లు**

వెంచర్ల పరిస్థితి ఇలా ఉంటే ఇక మండల పరిధిలో వ్యవసాయ భూముల్లో ఏకంగా రోడ్లు వేస్తున్నారు. సిమెంటు పలకలతో ప్రహరీ నిర్మిస్తున్నారు. సాగు భూములను విధ్వంసం చేసే హక్కు ఎవరికీ లేదు. ఒక వేళ వెంచర్లు చేస్తే నిబంధన పాటించాలి. వ్యవసాయ భూముల్లో శాశ్వత నిర్మాణలకు అనుమతి లేదు. రియలెస్టేట్ వ్యాపారులు కంకర, తారు రోడ్లు వేస్తున్నారు. గుంట నుంచి ఐదు గుంటలకు యూనిట్ చొప్పున ఫెన్సింగ్ వేసి గుంటకు రూ. 6లక్షల నుంచి రూ. 12లక్షలకు విక్రయిస్తున్నారు. ఎకరం భూమి కోటిన్నర నుంచి రెండు కోట్లకు కొని వెంచర్లు వేసి నాలుగు నుంచి ఐదు కోట్లకు అమ్ముతున్నారు. ఈ దందాలో రైతులు నష్టపోతుండగా, రియల్ వ్యాపారులు కోట్లకు పడగలెత్తుతున్నారు.

**అనుమతి లేని వెంచర్లపై చర్యలు**

అనుమతి లేని వెంచర్లు వెలిస్తే కూల్చివేస్తాం. వెంచరైనా ఏదైనా అన్ని అనుమతులు తీసుకున్నాకే అభివృద్ధి పనులు చేసుకోవాలి. రావినూతల గ్రామపంచాయతీ పరిధిలో ప్రధాన రహదారి పక్కన పక్కన వెలిసిన వెంచర్ డిటిసిపి అనుమతులు లేకపోవడంతో పాతిన రాళ్లు, రోడ్లు తొలగించామని అన్నారు. పంచాయతీరాజ్ చట్టం, డీటీసీపీ నిబంధనల మేరకే వెంచర్‌లో అభివృద్ధి పనులు చేయాలి. రూల్స్ పాటించని వెంచర్లపై చర్యలు తీసుకుంటాం. అనుమతి లేని వెంచర్లలో ఎవరూ ప్లాట్లు కొనొద్దనీ అధికారులు ఫ్లెక్సీ ఏర్పాటు చేయడం జరిగింది

# 13వ కెనాల్ మరమ్మత్తు పనులను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త ౨ బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ మండలం ఇబ్రహీంపేట్ గ్రామంలో నిజం సాగర్ కెనాల్ ద్వారా వచ్చే 13 నెంబర్ కాలువ మరమ్మత్తు దశకు చేరిన విషయం కాంగ్రెస్ నాయకులు, రైతులు, బాన్సువాడ కాంగ్రెస్ పార్ట నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే, ఏనుగు రవీందర్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి రైతులతో కలిసి మరమ్మత్తు స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంబంధిత అధికారులతో వెంటనే మాట్లాడి అయినంత త్వరగా పనులు పూర్తిచేసి రైతుల సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట స్థానిక కాంగ్రెస్ నాయకులు, రైతులు, తదితరులు, ఉన్నారు.

# సేవా కార్యక్రమాలు అదృష్టంగా భావిస్తున్నాం



టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

సేవా కార్యక్రమాలు అదృష్టంగా భావిస్తున్నామని వివేకానంద్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,కామారెడ్డి జిల్లా,రామారెడ్డి మండల కేంద్రంలో బుధవారం వివేకా నంద ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ సభ్యుడు నవీన్ జన్మదినం సందర్భంగా గ్రామంలో ఇల్లు లేక గుడి దగ్గర పాత చీరలతోని పరదాలు కట్టుకొని జీవనం కొనసాగిస్తున్న ఓ మహిళకి అండగా నిలిచి ఒక పాలతీన్ కవర్ అంధజేశామని చెప్పారు. ట్రస్ట్ సభ్యులు స్వ యంగా ఆ షెడ్డు చుట్టూ కట్టి ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు దొ ంతుల నవీన్ కుమార్, ఐలాపురం మధు,గుర్జ కుంట సోను,నేరాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్య తలెత్తకుండా పకడ్బందీ చర్యలు

**కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్




జిల్లా వ్యాప్తంగా ఎక్కడ కూడా తాగునీటి సమస్య తలెత్తకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో బుధవారం తాగునీటి సరఫరా తీరుతెన్నులపై కలెక్టర్ ఆర్.డబ్ల్యూ.ఎస్ అధికారులతో సమీక్ష జరిపారు. రానున్న వేసవి సీజన్ ను దృష్టిలో పెట్టుకుని తాగునీటి సరఫరా వ్యవస్థను క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలన జరపాలని సూచించారు. జిల్లాలోని ఏ ఒక్క నివాస ప్రాంతంలోనూ నీటి ఎద్దడి తెరపైకి రాకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తూ, అవసరమైన చోట యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టాలని ఆదేశించారు. ఆయా గ్రామాల వారీగా నీటి సరఫరా పరిస్థితిని పరిశీలించి వారం రోజుల్లోపు సమగ్ర నివేదికలు సమర్పించాలని సూచించారు. ఇటీవల ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ప్రజాపాలన సభల సందర్భంగా పలు చోట్ల మిషన్ భగీరథ జలాలు ఇంటింటికీ సరఫరా కావడం లేదని ప్రజలు ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తెచ్చారని అన్నారు. ఈ తరహా ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా ప్రతి ఆవాసంలో ఒక్కో నివాస గృహం వారీగా శుద్ధి జలాలు అందేలా నీటి సరఫరా వ్యవస్థను చక్కదిద్దాలని అన్నారు. ముఖ్యంగా అంతర్గత సరఫరాపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, ఎక్కడైనా లోపాలను గుర్తిస్తే వెంటనే వాటిని సరిచేయాలన్నారు. వేసవికాలం ఆరంభానికి ముందే నీటి సరఫరా వ్యవస్థను గ్రామాల వారీగా, ఒక్కో నివాస గృహం వారీగా చక్కదిద్దాలని హితవు పలికారు. గ్రామ సర్పంచ్ లు, కార్యదర్శులను సంప్రదించి వాటర్ ట్యాంకులను శుభ్రం చేయించాలన్నారు. నివాస ప్రాంతాలతో పాటు అన్ని అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ విద్యా సంస్థలకు సమృద్ధిగా శుద్ధి జలాలు సరఫరా అయ్యేలా చూడాలన్నారు. ఎక్కడైనా సమస్యలు నెలకొని ఉంటే తమ దృష్టికి తేవాలని, ఎక్కడ కూడా నీటి ఎద్దడి తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ఆర్.డబ్ల్యూ.ఎస్ ఎస్.ఈ రాజేంద్రకుమార్, ఈ.ఈలు రాకేష్, నరేష్, డీ.ఈలు, ఏ.ఈలు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ఆన్లైన్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.



టైమ్స్ ఆఫ్ వార్త -బిచ్కుంద.

బుధవారం బిచ్కుంద, మద్నూర్ మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయంలో కామారెడ్డి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆకస్మిక తనిఖీలను చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నటువంటి ఆరు గ్యారెంటీలు పథకాలకు అమలు చేయడానికి తలపెట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో తీసుకున్నటువంటి దరఖాస్తులను ఆన్లైన్ నమోదు కార్యక్రమం కొనసాగుతోంది. ఈ సందర్భంగా కలెక్టర్ తాసిల్దార్ కార్యాలయంలో ఆన్లైన్ నమోదు ప్రక్రియను పరిశీలించారు. త్వరగతిన ఈ ఆన్లైన్ నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని, షిఫ్ట్ లా వారీగా విధులు కేటాయించాలని దానికి కావాల్సిన ఏర్పాట్లు చేసుకోవాలని స్థానికా తహసిల్దార్ మరియు ఎంపీడీవోలను ఆదేశించారు. కలెక్టర్ గారి వెంట మద్నూర్ తహసిల్దార్ ఎండీ ముజీబ్, బిచ్కుంద ఎంఆర్ఓ సురేష్ ,బిచ్కుంద ఎంపీడీవో ఆనంద్ , ఎంపీఈవో మహబూబ్, ముదునూర్ ఎంపీడీవో రవిశ్వర్ గౌడ్, మండల గిర్దావార్ లుసీనియర్ అసిస్టెంట్ లు కార్యాలయ సిబ్బంది, వివిధ గ్రామాల పంచాయ కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్ పాల్గొన్నారు.

# మహిళలు చిన్న తరహా వ్యాపారంలో ముందుండాలి

**- సమావేశానికి హాజరైన డి పి ఎం**

**- పెద్దయిపల్లి పిండి గిర్ని ప్రారంభం**

టైమ్స్ ఆఫ్ వార్త రాజంపేట





రాజంపేట మండల కేంద్రంలో మహిళా గ్రామ సంఘం సమావేశానికి డి పి ఎం వకుళ మంగళవారం హాజరయ్యారు. పిఎం ఎఫ్ ఎం ఈ ద్వారా 35 శాతం సబ్సిడీ ఉందని, ప్రతి మహిళ సంఘ సభ్యులు ఆర్థిక అభివృద్ధి చెందేందుకు, కందులు కొనుగోలు చేయటానికి అనుమతి వచ్చిందన్నారు. కావున కందులు అమ్మే రైతులు గ్రామ సంఘంలో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. అనంతరం పెద్దయిపల్లి గ్రామంలో పిఎం ఎఫ్ ఎం ఈ పథకంలో భాగంగా పిండి గిర్ని ని ఇందిరా మహిళా సంఘంలోని కటికం అన్నపూర్ణ ప్రారంభించారు. యూనిట్ విలువ 2,07,000/- రూ. లు ఉంటుందని, దీనిలో 35 శాతం సబ్సిడి ఉంటుందన్నారు. మహిళలు ఆర్థిక అభివృద్ధి పెంపొందించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం రాజేందర్, ఏపిఎం సాయిలు, సీసీ సాయిలు, మండల సమాఖ్య కోశాధికారి లావణ్య, గ్రామ సంఘం అధ్యక్షులు లలిత, అసిస్టెంట్ మేనేజర్ సౌజన్య, వి ఓ ఏ లు ఇందిరా, లక్ష్మి , గ్రామ సంఘం సభ్యులు, ఎస్ బి ఐ బ్యాంక్ మేనేజర్, సిబ్బంది, పాల్గొన్నారు.


# భవానీ రైస్ మిల్లులో భారీగా రేషన్ బియ్యం పట్టివేత



టైమ్స్ ఆఫ్ వార్త రామాయంపేట - మెదక్

మెదక్ జిల్లా రామాయంపేట మండలం కాట్రియాల గ్రామంలో ఉన్న భవానీ రైస్ మిల్ లో భారీగా రేషన్ బియ్యాన్ని ఎన్ఫోర్స్ మెంట్ విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించి తనిఖీ చెప్పట్టగా 500 బస్తాలా బియ్యాన్ని స్వాదీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న పీడీఎస్ బియ్యంగా అనుమానిస్తూ, వాటిని స్వాధీన పరుచుకుని రామాయంపేటలో ఉన్న గోదాంకు తరలించి కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

# కళ్యాణ లక్ష్మీ, షాది ముభారక్ చెక్కులు అందజేత




టైమ్స్ ఆఫ్ వార్త రాజంపేట - కామారెడ్డి

రాజంపేట మండల కేంద్రంలో కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణా రెడ్డి స్థానిక రైతు వేదిక భవనంలో బుధవారం కళ్యాణ లక్ష్మి, షాది ముభారక్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సౌమ్య నాగరాజు, ఎంపిపి స్వరూప కృష్ణ మూర్తి, జడ్పిటిసీ కొండ హన్మాండ్లు, ఆర్ డి ఓ,తహసీల్దార్ అనిల్ కుమార్,ఎంపిడిఓ బాలకిషన్, వివిధ గ్రామాల సర్పంచ్ లు,ఎంపిటిసి లు,వివిధ గ్రామాల కళ్యాణ లక్ష్మి, షాది ముభారక్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# స్పార్క్ మైండ్ ప్రైవేట్ పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని కోరుతూ

**మండల విద్యాధికారికి హిందూ సంఘాల ప్రతినిధుల ఫిర్యాదు....**



టైమ్స్ ఆఫ్ వార్త ౨ బాన్సువాడ:

బాన్సువాడ మున్సిపల్ కేంద్రంలో కొనసాగుతున్న స్పార్క్ మైండ్ ప్రైవేట్ పాఠశాల ప్రభుత్వ నియమ నిబంధనలు వ్యతిరేకంగా పనిచేస్తుందని, అలాగే ఆ పాఠశాలలో మతపరమైన బోధనలు చేస్తున్నారని ఆరోపిస్తూ బుధవారం హిందూ సంఘాల ప్రతినిధులు బాన్సువాడ మండల విద్యాధికారి పి. నాగేశ్వరరావుకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ నియమ నిబంధనల కు వ్యతిరేకంగా వ్యవహరిస్తు, కనీసం మౌలిక వసతులుపాటించని స్పార్క్ మైండ్ ప్రైవేట్ పాఠశాల గుర్తింపును తక్షణమే రద్దుచేసి, చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ పట్టణంలోని హిందూ సంఘాల ప్రతినిధులు, తదితరులు, పాల్గొన్నారు.





# కాంట్రాక్ట్ అధ్యాపకులను, పొరుగు సేవల ఉద్యోగులను రెగ్యులరైజేషన్ చేయాలి

**ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో మంత్రి సీతక్కకు వినతి**



టైమ్స్ అఫ్ వార్త – నిజామాబాద్ విద్యా విభాగం

తెలంగాణ యూనివర్సిటీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ లెక్చరర్లను, గెస్ట్ లెక్చర్లను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ ఎన్ఎస్యూఐ ఆధ్వర్యంలో మంత్రి సీతక్కకు వినతిపత్రం అందజేశారు. తెలంగాణ విశ్వవిద్యాలయ ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు కొమిర శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి రాజేందర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి సీతక్కకు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుకి తెలంగాణ విశ్వవిద్యాలయంలో గత 17 సంవత్సరలుగా పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను, పొరుగు సేవల అందిస్తున్న సిబ్బందిని రెగ్యులరైజేషన్ చేయాలని నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. మంత్రి సానుకూలంగా స్పందించి తప్పకుండా రెగ్యులరైజేషన్ చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు అధ్యాపకుడు దత్తహరి, పొరుగు సేవల సిబ్బంది బికోజి, సురేష్,సుధీర్,మధులిక,సురేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశం



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. జిల్లా కన్వీనర్ అవంతి రావు అధ్యక్షన తెలంగాణ జాగృతి ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఇందులో భాగంగా జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించనున్న కార్యక్రమాలతో పాటు కార్యచరణకు సంబంధించిన వివిధ అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీ నారాయణ, జిల్లా కో కన్వీనర్ పులి జైపాల్, జిల్లా యూత్ కన్వీనర్ రేహన్, జిల్లా మహిళ కన్వీనర్ అపర్ణ, జిల్లా అధికార ప్రతినిధి పంచరెడ్డి మురళి, వికలాంగుల విభాగం జిల్లా కన్వీనర్ రాజన్న, జాగృతి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మనెంట్ చేయాలి

**బీ ఎల్ టి యు ఆధ్వర్యంలో 12న నిర్వహించే ధర్నాకు సంబంధించి వినతి**



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

మున్సిపల్ ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, ఆ లోపు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 12న మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ బి ఎల్ టి యు ఆధ్వర్యంలో నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు బహుజన మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కన్వీనర్ దండి వెంకట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బహుజన మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల రాజేందర్ నగర నాయకులు ఎ. హరీష్, సహదేవ్ పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో బాధితులకు ఉచితంగా కృత్రిమ కాళ్ళ అమరికలు

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్, నిజామాబాద్ రోటరీ సర్వీస్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో బాధితులకు ఉచితంగా కృత్రిమ కాలు అమరికలు చేశారు. స్థానిక బర్కత్ పురాలో గల రోటరీ కృత్రిమ అభయ కేంద్రంలో ఏర్పాటు చేసిన కృత్రిమ జైపూర్ ఫుట్ శిబిరంలో ఉచితంగా కృత్రిమ కాలు అమరికలు చేశారు. క్లబ్ అధ్యక్షుడు రామకృష్ణ ఆధ్వర్యంలో గత నెల చేపట్టిన కొలతల ప్రకారం కృత్రిమంగా తయారుచేసిన కాళ్లను అందజేశారు. బాధితులు అనివార్య కారణాల వల్ల లేదా అనారోగ్య రీత్యా తమ కాలుపోయిన వారి నుంచి కొలతలు సేకరించారు. తిరిగి ఈ రోజు కృత్రిమంగా తయారుచేసిన జైపూర్ ఫుట్ ను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ న్యాయవాది రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షుడు, మాజీ ట్రస్ట్ చైర్మన్ సి. హరిప్రసాద్ హాజరై మాట్లాడుతూ అనివార్య కారణాలచే ఎవరైతే కాలును కోల్పోయారు వారికి రోటరీ సంస్థ ఉచితంగా కృత్రిమంగా తయారు చేసిన జైపూర్ ఫూట్ ను అందిస్తూ జీవితానికి నమ్మకం కల్పిస్తుందని అన్నారు. గత 13 సంవత్సరాలుగా రోటరీ కేంద్రం ద్వారా జైపూర్ ఫుట్ ను ఉచితంగా అందిస్తూ రోటరీ సంస్థ ఎనలేని సేవలు చేస్తుందని, ఇకమందు కూడా ఇదే విధంగా ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. 2009వ సంవత్సరములో ఏర్పాటుచేసిన ఈ కృత్రిమ కేంద్రం ద్వారా ఇప్పటివరకు దాదాపు రెండు వేలకు పైగా బాధితులు ఉచితంగా కృత్రిమంగా తయారుచేసిన జైపూర్ ఫూట్ ను కాలును పొందారాన్నారు. అనంతరం రోటరీ కృత్రిమ జైపూర్ ఫుట్ కేంద్ర చైర్మన్ శ్రీరామ్ సోనీ మాట్లాడుతూ రోటరీ ఈ కేంద్రాన్ని 2009వ సంవత్సరంలో ప్రారంభించడం జరిగినదని అప్పటినుంచి ఇప్పటివరకు దాదాపు 35 పైగా శిబిరాలను ఏర్పాటు చేసి 2000 కు పైగా బాధితులకు ఉచితంగా జైపూర్ కృత్రిమ ఫూట్ ను అందజేయడం జరిగినదని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ఇక ముందు కూడా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ ప్రధాన కార్యదర్శి ఎన్. ప్రసన్నకుమారి, రోటరీ సర్వీస్ ట్రస్ట్ చైర్మన్ వేద్ ప్రకాష్ మిట్టల్, కోశాధికారి జ్ఞాన ప్రకాష్, శ్రీనివాసరావు, చంద్రసేన్ రెడ్డి, సుధీర్ గుప్తా, సభ్యులు, బాధితులు, బాధితుల సహాయకులు పాల్గొన్నారు.

# పేద కుటుంబానికి గ్రామస్తుల ఆర్థిక సహాయం

**విరాళాల సేకరణతో పేదలకు సహాయం....**



టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి

పేద కుటుంబానికి చెందిన విట్ఠల్ అనే యువకుడు ఇటీవల చెట్టుపై నుండి పడి తలకు తీవ్ర గాయలపాలై హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. ఈమేరకు యువకులందరూ కలిసి విరాళాలు సేకరించి కుటుంబానికి అందజేసి తమ సేవా నిరతిని, దాతృత్వాన్ని చాటుకున్నారు. ఎడపల్లి మండలంలోని పోచారం గ్రామానికి చెందిన విట్ఠల్ అనే యువకుడు చెట్టుపై నుండి పడి తీవ్రంగా గాయపడ్డారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విట్ఠల్ పేద కుటుంబానికి చెందిన వారు కావడంతో గ్రామానికి చెందిన యువకులు సేవా కార్యక్రమాల కోసం పాటుపడుతున్న వారి ఆధ్వర్యంలో 25,000 రూపాయల నగదు ఆర్థిక సహాయాన్ని విరాళాలుగా సేకరించి కుటుంబ సభ్యులకు అందజేశారు. కష్టాల్లో ఉన్న అనేక మంది పేదలకు గ్రామ యువకులు, గ్రామస్తులు కలిసి ఆర్థిక సహాయం చేయడం జరిగిందని సర్పంచ్ ఇంద్ర కరణ్, మాజీ ఉపసర్పంచ్, దూపల్లి సొసైటీ డైరెక్టర్ నీరడి రవికుమార్ లు వెల్లడించారు. ఈ మేరకు విరాళాల సేకరణలో పాలుపంచుకుని స్పందించిన ప్రతీ ఒక్కరికీ స్థానిక సర్పంచ్ ఇంద్ర కరణ్, మాజీ ఉపసర్పంచ్, దూపల్లి సొసైటీ డైరెక్టర్ నీరడి రవికుమార్ యువకులకు ధన్య వాదాలు తెలిపారు. ఆపదలో ఉన్న తోటివారికి సహాయం చేయాలనే ఆలోచనతో ఉన్న యువ కులను చూస్తూ ఉంటే సమాజంలో మానవత్వం ఇంకా బతికుందని ఈ సంఘటనతో సమాజానికి తమ గ్రామస్తులు చాటారని ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో దండెంకుమార్, బజానోళ్ల నవీన్, సుంకరి సుదర్శన్, కోలా విజయ్, కట్ట లక్ష్మన్, షెల్కె నర్సింగ్, తాడేం ప్రదీప్, తాడేం నవీన్, షేక్ మైతబ్, నడిపి సాయిలు, మోరే విశాల్, షేక్ అబ్దుల్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యత జాతీయ మహాసభలను జయప్రదం చేయండి




టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్

ఐక్యత కమ్యూనిస్టు జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ(ఎంఎల్) ప్రజా పంథా బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి మల్లేష్ పిలుపునిచ్చారు. బుధవారం బోధన్ పట్టణంలోని రాకాసిపేట్ లో సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా పార్టీ ముఖ్య సభ్యుల సమావేశం బీపాషా బేగం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి మల్లేష్ హాజరై మాట్లాడారు. మార్చి 3,4,5 తేదీలలో ఖమ్మంలో విప్లవ కమ్యూనిస్టు పార్టీల ఐక్యత జాతీయ మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భారతదేశంలో బలమైన కమ్యూనిస్టు పార్టీల నిర్మాణానికి ఈ ఐక్యత సభ ఒక్క ముందడుగుగా ఉంటుందని ఆశిస్తున్నామన్నారు. మహాసభలకు ప్రజలు పెద్ద ఎత్తున విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నాగమణి, అనీస్ ఫాతిమా బేగం, అనిత, లత, లక్ష్మీ, పద్మ, గౌసియా బేగం, షాహిన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు




టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్

ఉన్నత విద్యాతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, ముఖ్యంగా విద్యార్థినులు రాణించాలని ఏఐఎంఐఎం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ అసదుద్దీన్ ఓవైసి అన్నారు. పేర్కొన్నారు. బుధవారం బోధన్ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్ లో ఏఐఎంఐఎం పార్టీ బోధన్ పట్టణ అధ్యక్షుడు ముషీర్ బాబా ఆధ్వర్యంలో ఆల్ ఇన్ వన్ బుక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీ అసదుద్దీన్ విచ్చేసి విద్యార్థులకు బుక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థులు మతపరమైన తేడా లేకుండా ఉన్నతంగా చదువుకుని సామాజిక దృక్పథంతో ఎదగాలని సూచించారు. మహిళలు ఇంటికి పరిమితం కాకుండా తమ లక్ష్యాన్ని ఎంచుకోవాలన్నారు. ముందుగా పట్టణంలోని రెంజల్ బేస్ లో గల జలాల్ బుఖారి దర్గా ను సందర్శించి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం పార్టీ మున్సిపల్ కౌన్సిలర్లు షర్కర్, వలీవుద్దీన్, సమీర్ తదితరులు ఉన్నారు.

# ఉపాధ్యాయులు అంకితభావంతో పని చేశారు

**మాజీ ఎమ్మెల్యే షకీల్ సతీమణి అయేషా ఫాతిమా...**



టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి

ఎడపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు దీర్ఘ కాలంగా అంకితభావంతో పనిచేసి విద్యా అభివృద్ధికి కృషి చేశారని మాజీ ఎమ్మెల్యే షకీల్ సతీమణి అయేషా ఫాతిమా, జడ్పీ వైస్ చైర్మన్ రజితయాదవ్ లు పేర్కొన్నారు. ఎడపల్లి మండలం ఎడపల్లి మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో బదిలీపై వెళ్లిన 7గురు ఉపాధ్యాయులకు బుధవారం వీడ్కోల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే షకీల్ సతీమణి అయేషాఫాతిమా, జడ్పీ వైస్ చైర్మన్ రజిత యాదవ్ లు మాట్లాడుతూ... ప్రభుత్వ ఉద్యోగికి బదిలీలు సహజమేనని, విద్యార్థులకు ప్రాథమిక విద్యనే గట్టి పునాది వేస్తుందని అన్నారు. భావి భారత పౌరులుగా తయారుచేసే పరిశ్రమలు ప్రాథమిక విద్యాలయాలు అని అన్నారు. దీర్ఘకాలంగా పాఠశాలకు వారు చేసిన సేవలను కొనియాడారు. అన్నింటిలో ఉపాధ్యాయ వృత్తి ఉత్తమమైనదని పేర్కొన్నారు. అలాగే బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులు కూడా పాఠశాలలో విద్య అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. అనంతరం బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను పూలమాలలతో శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. తమ స్వహస్తాలతో తయారు చేసిన పూల బొకేలు, బహుమతులు అందజేసి విద్యార్థులు వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాయిలు, ఉపసర్పంచ్ ఆకుల శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# జాన్కంపేట్ లో బైక్ చోరీ..

# వరుస దొంగతనాలతో బెంబేలెత్తుతున్న ప్రజలు

టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి



ఎడపల్లి మండలంలో వరుస దొంగతనాలకు పాల్పడుతూ ఉండడంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామంలో మంగళవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఓ బైక్ ను ఎత్తుకెళ్లారు. వివరాలిలా ఉన్నాయి... గ్రామానికి చెందిన రాచర్ల శేఖర్ రాజుకు చెందిన ఏపీ25 జే 9839 నెంబరు గల మెరున్ రంగు హీరోహోండా సీడీ100 ఎస్సెస్ బైక్ ను ఇంటివద్ద పార్క్ చేసి ఉంచాడు. ఈక్రమంలో మంగళవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఆ బైక్ ను దొంగిలించుకొని వెళ్ళారు. బుధవారం ఉదయం ఇంటి బయటకి వచ్చి చూడగా బైక్ లేకపోవడంతో ఆందోళన చెందిన శేఖర్ రాజు స్థానికులకు సమాచారం అందించారు. అలాగే బాధితుడు ఎడపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఇటీవల అంగట్లో దొంగలు తమ చేతి వాటాన్ని ప్రదర్శిస్తూ సెల్ ఫోన్ లు దొంగిలిస్తూ ఉంటే దొంగలు బైక్ లు, ఐచర్ వాహనాలను దొంగిలిస్తూ పోలీసులకు సవాళ్లు విసురుతున్నారు. గత సంవత్సన్నర క్రితం జానకంపేట్ గ్రామంలో రోడ్డుప్రక్కన పార్క్ చేసిన ఐచర్ వాహనాన్ని దొంగిలించిన విషయం మరువకముందే రెంజల్ మండలంలో మరో ఐచర్ వాహనాన్ని, అలాగే బాపూనగర్లో ఆటోను ఎత్తుకెళ్లారు. అంతేకాకుండా బైక్ ఎత్తుకెళ్లిన కాలనీలో ఇటీవల గుర్తుతెలియని వ్యక్తి ఓ ఇంట్లో నుండి సెల్ ఫోన్ ను ఎత్తుకెళ్లాడు. ఇలా వరుస చోరీలకు పాల్పడుతూ దొంగలు తమ చేతి వాటాన్ని ప్రదర్శిస్తూ పోలీసులకు సవాళ్ళు విసురుతున్నారు. ఇకనైనా పోలీసులు రాత్రి వేళల్లో గస్తీని ముమ్మరం చేయాలని ప్రజలు కోరుతున్నారు

# రెంజల్ మండలంలో అక్రమ మొరం తవ్వకాలపై అధికారుల దాడులు... జేసీబీలు, టిప్పర్లు సీజ్



టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి

కొందరు అక్రమార్కులు అక్రమంగా మొరం తవ్వకాలు చేపట్టి లారీలలో తరలిస్తూ మోరం వ్యాపారం చేస్తున్నారనే సంచారం మేరకు అక్రమ మైనింగ్ పై టాస్కోర్స్ పోలీసులు మెరుపు దాడి చేశారు. టాస్కోర్స్ ఏసిపి రాజశేఖర్ రాజ్ ఆధ్వర్యంలో సీఐలు అంజయ్య, అజయ్ బాబు బుధవారం రెంజల్ మండలం సాటాపూర్ గ్రామ శివారులో తనిఖీలు చేశారు. ఈ క్రమంలో అక్రమంగా మొరం తవ్వకాలు జరుపుతున్న రెండు జేసీబీలు, ఏడు టిప్పర్లను సీజ్ చేశారు. సీజ్ చేసిన జేసీబీలు, టిప్పర్లను రెంజల్ పోలీస్ స్టేషన్ కు తరలించి పదిమందిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేశారు. అయితే రెవెన్యూ సిబ్బంది, స్థానిక పోలీసుల అండదండలతోనే అక్రమ మొరం తవ్వకాలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా సెలవు దినాల్లో అయితే అక్రమంగా మొరం తవ్వకాలకు అంతేలేకుండా పోతుందని పేర్కొంటున్నారు. ఇకనైనా సంబంధిత శాఖ జిల్లాస్థాయి అధికారులు అక్రమమార్కులపై ఓకన్నేసి ఉంచాలని వారు కోరుతున్నారు.

## డ్రైవర్ లకు నష్టం తెచ్చే భారత న్యాయ సంహిత (బిఎన్ఎస్ ) 104(2) చట్టాన్ని వెంటనే రద్దు చెయాలి

**సీఐటీయూ మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



బాలానగర్ లోని ఐడిపిఎల్ చౌరస్తాలో సీఐటీయూ ఆధ్వర్యంలో భారత న్యాయ సంహిత (బి ఎన్ ఎస్ ) చట్టాన్ని రద్దు వెంటనే చెయ్యాలని ట్రక్, ప్రయివేటు బస్ ల డ్రైవర్స్ స్వచ్చందంగా డ్రైవర్స్ బంద్ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ పాల్గొని ఆయన మాట్లాడుతూ బీజేపీ కేంద్ర ప్రభుత్వం ప్రతి పక్ష పార్టీల ఎంపీ లను పార్లమెంట్ నుండి సస్పెండ్ చేసి అడ్డ దారిలో డ్రైవర్ లను బతికి ఉండగానే చచ్చినట్లు గా ఉండే చట్టం తెచ్చారు, ఈ చట్టం ఏమి చెబతున్నది అంటే ప్రమాదాలు, జరిగినప్పుడు డ్రైవర్ లకు 10 ఏండ్లు జైలు శిక్ష,7లక్షల నష్టపరిహారం ఇచ్చేలా భారత న్యాయ సంహిత (బి ఎన్ ఎస్ ) చట్టం 104(2) తెచ్చి డ్రైవర్ లు డ్రైవింగ్ ఉద్యోగ లల్లో కీ రాకుండా కేంద్ర బీజేపీ ప్రభుత్వం చూస్తుంది అని ఆవేదన వ్యక్తం చేశారు. శిక్ష లతోనే ప్రమాదాలు తప్పు తాయి అనేది గుడ్డి ఆలోచన అన్నారు. మొదటగా కేంద్ర ప్రభుత్వం రోడ్లను గుంతలు లేకుండా చూడాలని ,అంతే కాదు ప్రకృతి వైపరీత్యాల వల్ల పొగ మంచులు వచ్చి కూడా ప్రమాదాలు జరుగుతుంటాయి, డ్రైవర్ లను నష్టం చేసే భారత న్యాయ సంహిత (బిఎన్ ఎస్ ) చట్టాన్ని రద్దు చేయాలని కేంద్ర బీజేపీ ప్రభుత్వం నీ హెచ్చరించారు.. ఈ చట్టాన్ని రద్దు చేసే వరకు పోరాటాలు చేస్తాం అన్నారు ఈ కార్యక్రమంలో సీఐటీయూ ట్రాన్స్పోర్ట్ యూనియన్ రాష్ట్ర నాయకులు బసగాని ఉమేష్ రెడ్డి,డ్రైవర్స్ ల నాయకులు విష్ణు,మోసిన్,శేఖర్,నరేష్,సత్యం ముదిరాజ్,భాస్కర్,ముఖేష్ తదితరులు పాల్గొన్నారు...

## కూకట్ పల్లి జోనల్ కమీషనర్ అభిలాష అభినవ్‌ను కలసిన

**కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ ప్రెసిడెంట్ తూము వేణు..**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



నూతనంగా కూకట్పల్లి జోనల్ కమీషనర్ గా బాధ్యతలు చేపట్టిన అభిలాష అభినవ్ ని మర్యాద పూర్వకం గా కలసిన, కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ ప్రెసిడెంట్ తూము వేణు,బాలాజీనగర్ డివిజన్ ప్రెసిడెంట్ కృష్ణ రాజ్ పుత్, కె పిహెచ్ బి డివిజన్ ప్రెసిడెంట్ తమ్మి నేని ప్రవీణ్ లు.జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్ ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రకాష్ ముదిరాజ్,కేబుల్ శ్రీను, నజీరుద్దీన్, భాయ్,యూత్ కాంగ్రెస్ నాయకులు కలికోట శంకర్, కలికోట బలరాజ్, తదితరులు పాల్గొన్నారు...

## ప్రజావాణి కార్యక్రమం ద్వారా సీఎం రేవంత్ రెడ్డి చొరవతో కానిస్టేబుల్ భార్యకు ఉద్యోగం

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి




ప్రజావాణి కార్యక్రమం ద్వారా రాచకొండ కమిషనరేట్ కార్యాలయంలో కానిస్టేబుల్ భార్యకు ఉద్యోగం స్థానికేతర కారణం చూపుతూ గత బిఆర్ ఎస్ ప్రభుత్వం ఉద్యోగ నిరాకరణ రాచకొండ పోలీసు కమిషనరేట్ అంబర్ పేట పోలీసు హెడ్ హెడ్ క్వార్టర్స్ లో సొంగా శేఖర్ విధులు నిర్వర్తిస్తూ 2021 సెప్టెంబర్ 30న రోడ్డు ప్రమాదంలో చనిపోయారు.అతని భార్య సత్యలత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందడంతో స్థానికేతర కారణం చూపుతూ రెండేళ్లుగా ఆమెకు ఉద్యోగం ఇవ్వడానికి గత ప్రభుత్వం నిరాకరించగా, బాధితులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రజావాణి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి తమ కుటుంబ దీనస్థితిని తెలపగా, సత్వరమే స్పందించిన ముఖ్యమంత్రి మానవతా దృక్పథంతో నిబంధనలు సడలించి ఉద్యోగం ఇవ్వాలని రాష్ట్ర డీజీపీ, రాచకొండ సిపి లకు ఆదేశాలు జారీ చేశారు.

## నాగోల్ పోలీస్ స్టేషన్ సందర్శించిన సిపి జి. సుధీర్ బాబు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



రాచకొండ కమిషనరేట్ సి పి జి.సుధీర్ బాబు బుధవారం నాగోల్ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు.ఈ సందర్భంగా సిపి నాగోల్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు,పోలీస్ స్టేషన్ సిబ్బందికి పలు సూచనలు అందించారు.

# సమాచార హక్కు చట్టం (2005) సామాన్యులకు అందని ద్రాక్షేనా?

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:




సమాచార హక్కు చట్టం (2005) చట్టం రోజు రోజుకి సామాన్య ప్రజలకు అందని ద్రాక్షలా మారుతుందని అర్ టి ఐ రక్షక్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ, సీనియర్ జర్నలిస్ట్ రాపోలు లింగస్వామి ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం అయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ కార్యాలయాలలో సమాచార హక్కు చట్టం (2005) సూచిక బోర్డులపై అధికారుల పేర్లు ఫోన్ నెంబర్ కార్యాలయ వివరాలను తెలుపుతూ బోర్డును ఏర్పాటు చేయవలసి ఉండగా పై అధికారుల పర్యవేక్షణ కింది స్థాయి సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా కొన్ని కార్యాలయాలలో మాత్రమే సూచిక బోర్డులు కనిపిస్తున్నాయి. మరి కొన్ని కార్యాలయాలలో సూచిక బోర్డ ఉన్నా కానీ లేనట్టే అన్న చందంగా తయారయ్యాయి. అధికారులు మారినప్పుడు బోర్డుపై ఆ అధికారుల వివరాలు పొందుపరచాలి అలాంటిది ఏది లేకుండా బోర్డుపై తెల్ల పేపర్ అంటించి వివరాలు కనిపించకుండా చేస్తూ సమాచార హక్కు చట్టాన్ని ప్రజలకు తెలియకుండా నీరుగార్చే ప్రయత్నములు కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నాయి. ఇలా ఉన్నటు వంటి సూచిక బోర్డు వల్ల ప్రజలకు ఉపయోగమేముందో అధికారులకే తెలియాలి మరి.రంగారెడ్డి జిల్లా హయత్ నగర్‌లో ఓ ప్రభుత్వ కార్యాలయంలో అధికారులు మారినా కానీ బోర్డును మార్చకుండా పేపర్ అంటించి స్వచ్ఛందంగా వెల్లడించాల్సిన సమాచారాన్ని దాచే ప్రయత్నం చేస్తూ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో తప్పనిసరి సమాచార హక్కు చట్టం (2005)సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని అదే విధంగా చట్టంపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించేందుకు కృషి చేయాలని ప్రజలు అర్ టి ఐ కార్యకర్తలు సామాజిక కార్యకర్తలు పై అధికారులను కోరుతున్నారు.

## టీఎన్జీవోస్ నర్సంపేట యూనిట్ నూతన కార్యవర్గం ఎన్నిక





టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:



నర్సంపేటలోని టీఎన్జీవోస్ కార్యాలయంలో నర్సంపేట తాలూకా యూనిట్ కార్యవర్గ సమావేశాన్ని కాడారి సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో నర్సంపేట డివిజన్ లోని వివిధ శాఖలలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులందరి సమక్షంలో నర్సంపేట తాలూకా యూనిట్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టీఎన్జీవోస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు గజ్జల రామ్ కిషన్ ఆదేశాల మేరకు టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి గాజె వేణుగోపాల్ ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కార్యవర్గాలకు శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగులు నిరంతరం ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేయడంలో సమర్థవంతంగా పనిచేసి అటు ప్రభుత్వానికి ఇటు టిఎన్జీవోస్ సంఘానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. నర్సంపేట తాలూకా యూనిట్ నూతన అధ్యక్షులుగా కడారి సురేష్ రెడ్డి, కార్యదర్శిగా హర్షవర్ధన్ రెడ్డి, కోశాధికారిగా శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా సంజీవ, భాస్కర్, రామలింగయ్య, నాగేందర్, సాయిరాం నాయక్, శ్రవణ్, జ్యోత్స్న, రమాదేవి, సంయుక్త కార్యదర్శిగా వినోద్, శేఖర్, రజాక్, రమేష్, శ్యామల, రమ, కార్యనిర్వాహక కార్యదర్శిలుగా రంజిత, మాశుక్, సలీం, ప్రచార కార్యదర్శులుగా రాంబాబు, నవీన్, వేణు, కార్యవర్గ సభ్యులుగా నీరజ, సందీప్ నాయక్, మీనా ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి పాలకుర్తి సదానందం, సహాధ్యక్షులు హేమా నాయక్, ఉపాధ్యక్షులు గద్దల రాజు, పంచాయితీ ఫోరం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రఘు, సదానందం, జిల్లా బాధ్యులు రజిత, రాజేష్, కుమారస్వామి, సత్యనారాయణ, అజార్, ఐసిడిఎస్ ఫోరం అధ్యక్షురాలు రాజేశ్వరి, డివిజన్లోని వివిధ శాఖలలో పనిచేస్తున్న ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఐనవోలు జాతర పనులను పరిశీలించిన అధికారులు

టైమ్స్ఆఫ్ వార్త-హన్మకొండ జిల్లా



ఐనవోలు మండలంలోని శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానంలో నిర్వహించే 2024 జాతర ఏర్పాట్లను గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ రిజ్వాన్ పాషా, హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ పరిశీలించారు. ముందుగా వీరు శ్రీ స్వామి వారిని దర్శించుకుని, అనంతరం దేవాలయ ప్రాంగణంలోని జాతర పనులను, జాతరలోని పెద్దబావిని, కుడా వారు నిర్మించిన టాయిలెట్ బ్లాక్ ని పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. దేవాలయంలో పారిశుద్ధ్య పనులు, అందుకు కావలసిన సిబ్బందిని, పెద్ద డస్ట్ బిన్స్, వాటర్ సప్లయ్ టాంకర్స్, భక్తులకు కావాల్సిన ఇతర అవసరాలను సమకూర్చాలని సంబంధిత అధికారులకు, దేవాలయ కార్యనిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వర్ రావుకు సూచించారు. ఈ కార్యక్రమంలో కుడా ప్లానింగ్ ఆఫీసర్ అజిత్ రెడ్డి, ఎక్జిక్యూటివ్ ఇంజినీర్ భీమ్ రావు, ఎంపిడిఓ వెంకటరమణ, ఐనవోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శ్రీనివాస్, ఐనవోలు తహాశీల్దార్ విక్రమ్ కుమార్, ఎస్సై అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## 31తో ముగియనున్న అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ కోర్సులలో అడ్మిషన్స్

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



డా.బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం డిగ్రీ (బీ.ఏ/బీ.కాం/బీ.ఎస్సీ) కోర్సుల్లో చేరడానికి చివరి తేది ఈనెల 31 వరకు గడువు కలదని హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జోత్నప్రభ,అభ్యాసకుల సహాయ కేంద్రం కో ఆర్డినేటర్ డాక్టర్ ఈ. శంకర్ తెలిపారు. ఆయా కోర్సుల్లో చేరడానికి విద్యార్హతలు ఫీజు తదితర వివరాలను %ఃఃఃఎతుశీబశీఅశ్రీఱఅవ.ఱఅ% లో పొందుపర్చినట్లు వెల్లడించారు. ఇంటర్మీడియెట్ నేషనల్ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా ఇంటర్ పూర్తి చేసిన వారు తెలంగాణ ఓపెన్ ఇంటర్ పాస్ అయిన వారు పాలిటెక్నిక్ రెండు సంవత్సరాల ఐటీఐ కోర్సులలో 2024 వరకు పాసైన విద్యార్థులు నేరుగా డిగ్రీ కోర్సుల్లో అడ్మిషన్ పొందొచ్చని సూచించారు.తెలుగు మరియు ఇంగ్లీష్ మీడియం లలో చదవవచ్చునని తెలుపుతూ హయత్ నగర్ పరిసర ప్రాంతాలలో ఇంటర్ తత్సమాన అర్హత కలిగిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అలాగే ద్వితీయ మరియు తృతీయ సంవత్సర విద్యార్థులు కోర్సు ఫీజు కూడా జనవరి 31 ఆన్ లైన్ లో అలాగే మూడవ సెమిస్టర్ మరియు ఐదవ సెమిస్టర్ పరీక్ష ఫీజులు ఈనెల 17 వరకు ఆన్లైన్లో చెల్లించవచ్చని తెలిపారు.మరిన్ని వివరాలకు 7382929771 ఫోన్ నంబర్ ను సంప్రదించవచ్చునని వారు తెలియజేశారు.

## ఓడిపోయిన నియోజకవర్గంలో అభివృద్ధికి కాంగ్రెస్ ఇన్చార్జిలకు పూర్తి బాధ్యతలు..

**త్వరలోనే అధికారిక ప్రకటన...**

**ప్రభుత్వపరంగా ప్రోటోకాల్ ఇచ్చే విధంగా ఇందిరమ్మ కోఆర్డినేటర్**

**జిల్లా మంత్రుల సారథ్యంలో నియోజకవర్గ ఇన్చార్జిలకు అభివృద్ధి బాధ్యతలు**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఓడిపోయిన నియోజకవర్గంలో 55 మంది కి నియోజకవర్గ అభివృద్ధి ఇన్చార్జిగా పూర్తిస్థాయిలో బాధ్యతలను అప్పగించే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రణాళికలు రూపొందించారు ఇందులో భాగంగానే మంగళవారం రాత్రి మేడ్చల్ జిల్లా కు చెందిన పలు నియోజకవర్గాల ఇన్చార్జిలతో ముఖ్య సమావేశం నిర్వహించారు వారికి పూర్తిస్థాయిలో బాధ్యతలను అప్పగిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారికి సూచించారు. కుకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ కు పూర్తి బాధ్యతలు అభివృద్ధి పై అప్పగించారు. అంతేకాకుండా నియోజకవర్గానికి 10 కోట్ల రూపాయలు మంజూరు చేస్తున్నారని కూకట్పల్లి నియోజకవర్గ ఇన్చార్జి బండి రమేష్ తెలిపారు, ప్రజలకు అందుబాటులో ఉండి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని ఈ సందర్భంగా బండి రమేష్ వివరించారు రాబోయే పార్లమెంటు ఎన్నికలకు పార్టీ శ్రేణులను సమన్వయం చేస్తూ విజయానికి కృషి చేయనున్నట్లు వివరించారు. త్వరలోనే ఇందిరమ్మ కమిటీలుగా ఏర్పాటు కానున్నాయని ఈ కమిటీల్లో నియోజకవర్గ ఇన్చార్జి కోఆర్డినేటర్ గా ఉంటూ ప్రభుత్వపరంగా అభివృద్ధి కార్యక్రమాలకు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జీలు బాధ్యతలుగా వ్యవహరించడం జరుగుతుందని తెలిపారు. తమకు జిల్లా మంత్రుల సారథ్యం లో పనిచేయనున్నామని బండి రమేష్ వివరించారు....

## కేపిహెచ్ బిలో సంక్రాతి పండుగ పురస్కరించుకొని ముగ్గుల పోటీలు..

**నిర్వహించిన బిఆర్ ఎస్ నాయకులు...**

**విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన బిఆర్ ఎస్ నాయకులు పాతూరి గోపి, సాయిబాబా చౌదరి...**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్బి కాలనీ 114 డివిజన్ ఫోర్త్ ఫేస్ నందు సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముగ్గుల పోటీ నిర్వహించడం, జరిగింది. ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పాతూరి గోపి సీనియర్ నాయకులు సాయిబాబా చౌదరి, కుకట్పల్లి నియోజకవర్గం యూత్ ప్రెసిడెంట్ సాయి శ్రీనివాస్. 114 డివిజన్ జనరల్ సెక్రటరీ రాజేష్ రాయ్. విచ్చేసి పోటీదారులందరికి బహుమతు లు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామయ్య. కిషోర్. కన్నలత. భవాని. రమాదేవి. భారతి. కాంతమ్మ. మనీ. లక్ష్మి. మల్లికాంబ.తదితరులు పాల్గొన్నారు..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
11-01-2024


# మేడిగడ్డపై చకచకా అడుగులు

(మొదటిపేజీ తరువాయి)

రాష్ట్ర ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. కాళేశ్వరం ప్రాజెక్టు పనులు జరిగిన ఇరిగే షన్ కార్యాలయాల్లో విజిలెన్స్ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. విజిలెన్స్ సోదాలు, జ్యుడీషియల్ విచారణలో కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో కీలకంగా ఎవరు వ్యవహరించారనే దానిపై గుర్తించాలని ప్రభుత్వం భావిస్తుంది. ఈ ప్రాజెక్టుకు టెండర్ ను ఎలా ఫైనల్ చేశారు. ప్రాజెక్టులో కీలకంగా వ్యవహరిం చింది ఎవరనే విషయాలపై రాష్ట్ర ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. విజిలెన్స్ నివేదిక, జ్యుడీ షియల్ విచా రణ రిపోర్టు ఆధారంగా ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మా ణం పేరుతో ఏం జరిగిందనే అంశాలను బయట పెట్టాలని ప్రభుత్వం భావిస్తుంది. కాళేశ్వరం ప్రాజెక్టు కంటే ముందు ప్రాణహిత-చేవేళ్ల ప్రాజెక్టు నిర్మాణం ప్రతిపాదన ఉంది. అయితే ఈ ప్రతిపాదనను పక్కన పెట్టి కాళేశ్వరం ప్రాజెక్టును భారత రాష్ట్ర సమితి సర్కార్ తెరమీదికి తెచ్చింది. ప్రాణహిత-చేవేళ్ల ప్రాజెక్టును తుమ్మిడిహెట్టి వద్ద నిర్మించకుండా ఎందుకు పక్కన పెట్టారనే విషయమై కాంగ్రెస్ సర్కార్ అన్వేషణ ప్రారంభిస్తుంది. ఈ విషయమై అప్పటి సర్కార్ చెబుతున్న కారణాలు సహేతుకమైనవేనా కావా అనే విషయాలను ఈ విచారణల ద్వారా బయటపెట్టాలని భావి స్తుంది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణాన్ని కేసీఆర్ సర్కార్ గొప్పగా ప్రచారం చేసుకుంది. అయితే ఈ ప్రాజెక్టు నిర్మాణం విషయంలో అప్పట్లోనే విపక్షాలు విమర్శలు చేశాయి. గత ప్రభుత్వం ఏ రకంగా వ్యవహరించిందనే విషయాలను అసెంబ్లీలో కూడ ఎండగట్టాలని ప్రభుత్వం భావిస్తుంది.తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఈ విషయమై బీఆర్ఎస్ తీరును ఎండగట్టేందుకు అవసరమైన సమాచారాన్ని సేకరిస్తుంది. మరో వైపు అసెంబ్లీ బయట కూడ ఈ విషయాలపై బీఆర్ఎస్ సర్కార్ తీరును ఎండగట్టాలని ప్రభుత్వం తలపెట్టింది.

# అధికారుల నిర్లక్ష్యంపై సర్కారు సీరియస్

(మొదటిపేజీ తరువాయి)

తెలిసిందే. డేటా ఎంట్రీ పూర్తి తర్వాత ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని మంత్రులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా ఆరు గ్యారెంటీల పథకాల విషయంలో ముఖ్యమంత్రి సీరియస్ గా పరిగణిస్తున్నారు. పార్ల మెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ రాకముందే మరో నాలుగు గ్యారెంటీలను అమలు చేయాలని పట్టుదలతో మం త్రులు కూడా ఉన్నారు. ఈ క్రమంలోనే నిర్లక్ష్యం వహిస్తే అధికార యంత్రాంగం పై చర్యలకు ప్రభుత్వం వెనకాడడం లేదు.

# తెలంగాణలో కొత్త విద్యుత్ పాలసీ



(మొదటిపేజీ తరువాయి)

తెలంగాణ ఏర్పాటైన తర్వాత 2014 నుంచి ఇప్పటిదాకా విద్యుత్ కంపెనీలకు, విద్యుత్ నియంత్రణ మండలి (ఈఆర్సీ) మధ్య జరిగిన ఒప్పందాలు, ఆ ఒప్పందాల్లోని అంశాలు, విద్యుత్తుకు చెల్లించిన ధరలు వంటివాటిపై సమగ్రంగా అధ్యయనం చేసి, పూర్తి వివరాలను అందించాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఆర్థిక సంవత్సరాల వారీగా జరిగిన ఒప్పందాలను, వాటిలోని అంశాలకు సంబంధించిన పూర్తి వివరాలు ఇవ్వాలని ఆదేశించారు. ఎక్కువ ధర చెల్లించే విధంగా జరిగిన ఒప్పందాలకు కారణాలేమిటో కూడా నివేదించాలని ఆదేశించారు. బహిరంగ మార్కెట్లో ఎక్కడ తక్కువ ధరకు విద్యుత్ లభిస్తుందో, ఆ కంపెనీల నుంచే విద్యుత్ కొనుగోలు చేయాలని సీఎం ఆదేశించారు. ఇప్పటిదాకా సరైన విద్యుత్ పాలసీని రూపొందించడకపోవడంతో వివిధరకాల ఇబ్బందులు, సమస్యలు ఉత్పన్నమవుతున్నాయన్నారు. వివిధ రాష్ట్రాల్లో అమలవుతున్న విద్యుత్తు విధానాలను అధ్యయనం చేయాలని, ఆ రాష్టాల్లోని విద్యుత్తు పరిస్థితులు, మెరుగైన విధానం ఏ రాష్ట్రంలో ఉందో అధ్యయనం చేసి, నివేదికలను ఇవ్వాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు. అన్ని రాష్ట్రాలకంటే మెరుగైన విద్యుత్తు విధానాన్ని తెలంగాణలో అమలుచేయడానికి నిపుణులతో చర్చించి, అసెంబ్లీలోనూ అన్ని రాజకీయపార్టీల ప్రజా ప్రతినిధులతో సుదీర్ఘంగా చర్చించి, సరికొత్త విద్యుత్ పాలసీని తీసుకు వస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ ఇచ్చి తీరాలని స్పష్టం చేశారు. ఆరు గ్యారంటీలలో ఒకటైన గృహజ్యోతి పథకం ద్వారా ఇంటికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ప్రభుత్వ పరంగా విద్యుత్తు ఉత్పత్తిని పెంచడానికి, మరిన్ని విద్యుత్ సంస్థలను ఏర్పాటు చేయడానికి ఉన్న అవకాశాలను, ఇప్పటికే నిర్మాణంలో ఉన్న పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ దుర్వినియోగాన్ని అరికట్టాలని, నాణ్యతను పెంచాలని సూచించారు. విద్యుత్తును నిరంతరం సరఫరా చేయడంలో ఎలాంటి అవాంతరాలు రాకుండా పటిష్టంగా, ముందస్తు చర్యలను చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

# నిరంతరం పచ్చదనం పెంపు

(మొదటిపేజీ తరువాయి)

అలాగే కనీస ఆదాయాన్నిచ్చే మొక్కలు పెంచేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. తెలంగాణ ప్రాంతానికి చెందినటువంటి పూలు పండ్ల జాతుల మొక్కల పంపిణీ తో పాటు, స్వచ్ఛందంగా పెంచేందుకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. తమ ఆవరణలో చెట్లు నాటుకున్న వాళ్లకు కనీస ఆదాయం వచ్చేలా ప్రోత్సహించాలని తెలిపారు. అందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. చింత, సీతాఫల్, ఉసిరి, జామ, నిమ్మ, సపోటా, మునగ, కరివేపాకు లాంటి మొక్కలను పంపిణీ చేసేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి కోరారు. హరితహారం కార్యక్రమం పారదర్శకంగా పూర్తి జవాబుదారీతనంతో ఉండాలని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తప్పవన్నారు. గతంలో జరిగిన తప్పులను సవరించుకోవాలని తెలిపారు. మీక్షా సమావేశంలో అటవీ శాఖ ముఖ్య కార్యదర్శి వాణీ ప్రసాద్, గ్రామీణ అభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, పిసిసిఎఫ్ ఆర్.ఎం. దొబ్రియాల్, సుభద్ర, కమిషనర్ హనుమంతరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పట్టాలు తప్పిన చార్మినార్ ఎక్స్‌ప్రెస్

హైదరాబాద్,జనవరి10 :

నాంపల్లి రైల్వే స్టేషన్‌లో చార్మినార్ ఎక్స్‌ప్రెస్‌కు ప్రమాదం జరిగింది. పట్టాలు తప్పి ఫ్లాట్‌ఫామ్ సైడ్‌వాల్‌ను ఢీకొట్టింది..ఈ ఘటనలో సుమారు 50 మంది ప్రయాణికులు గాయపడ్డారు. వారిని ఆసుపత్రికి తరలించారు. మొత్తం మూడు బోగీలు పట్టాలు తప్పగా, ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు.నాంపల్లి చివరి స్టేషన్ కావడంతో డెడ్ ఎండ్ లైన్ చూసుకోకుండా లోకో పైలట్ వెళ్లినట్టు సమాచారం. దీంతో ట్రాక్ మీద నుంచి కిందకి రైలు బోగీలు జరిగాయి. రైలు.. చెన్నై నుంచి హైదరాబాద్ వస్తుంది. ప్రయాణికులు క్షేమంగా ఉన్నారని, కొందరు స్వల్పంగా గాయపడ్డారని దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది..

# ఆ కష్టం ఊరికే పోలేదు..
# ప్రతి కష్టం వెనుక సుఖం ఉంటుంది

హైదరాబాద్,జనవరి10 :

మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి భావోద్వేగానికి గురయ్యారు. ఒంటరిగా ఉన్నప్పుడు అనేక సందర్భాల్లో తాను కన్నీళ్లు పెట్టుకున్నానని చెప్పారు. కార్యకర్తలు, అభిమానులు బాధ పడతారని కన్నీళ్ల ను దిగమింగుకున్నానన్నారు. ఆ కష్టం ఊరికే పోలేదని, ప్రతి కష్టం వెనుక సుఖం ఉంటుందని కన్నీళ్లు పెట్టుకున్నారు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.ఖమ్మం జిల్లాలో మంత్రి పర్యటన సందర్భంగా కార్యకర్తలతో సమావేశం అయ్యారు.

# తెలంగాణ తరహాలో ఎన్నికలు

## డిమాండ్ చేస్తున్న ప్రధాన పక్షాలు

## ఏపీలో అవకతవకల నేపథ్యంలో తెలంగాణ ఆ విషయం ప్రస్తావన

## ఎన్నికల అధికారుల దృష్టికి తెచ్చిన వైనం



హైదరాబాద్,జనవరి10 :

సార్వత్రిక ఎన్నికలు సమీపించిన ప్రస్తుత పరిస్థితుల్లో మరో తెలుగు రాష్ట్రంలో తెలంగాణ అంశం చర్చనీయాంశంగా మారింది. ఇక్కడి ప్రక్రియను పర్యవేక్షించడానికి కేంద్ర ఎన్నికల కమిషన్ అధికారులు ఏపీలో అడుగు పెట్టారు. కేంద్ర ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్, కమిషనర్లు అనూప్ చంద్ర పాండే, అరుణ్ గోయెల్ విజయవాడకు చేరుకున్నారు. అయితే విచిత్రంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ తరహా ప్రయోగం చేయాలని ప్రధాన రాజకీయ పక్షాలు ఎన్నికల అధికారులను డిమాండ్ చేస్తుండడం మరో విశేషం. తెలుగుదేశం, జనసేన పార్టీ అధినేతలు చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ ఇప్పటికే ఎన్నికల అధికారులను కలిశారు. ఏపీలో ఓటర్ల జాబితాలో చోటు చేసుకుంటోన్న మార్పులు చేర్పులపై ఫిర్యాదు చేశారు. అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓటర్ల జాబితాలో అవకతవకలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. వారితో సమావేశం ముగిసిన అనంతరం చంద్రబాబు, పవన్ కల్యాణ్ విలేకరులతో మాట్లాడారు. వైఎస్ఆర్సీపీ పాలనలో ఏపీలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోందని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలు విజయవంతంగా జరిగాయని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో పకడ్బందీగా వ్యవహరించడం వల్లనే ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా ఎన్నికల జరిగిన విషయాన్ని గుర్తు చేశారు.ప్రతిపక్ష నేతలపై అనేక కేసులను పెట్టారని చంద్రబాబు ధ్వజమెత్తారు. వ్యవస్థలన్నింటినీ నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. ప్రజల్లో వ్యతిరేకత రావడం వల్ల ఇప్పుడు ఓటర్ల జాబితాలో అక్రమాలకు పాల్పడుతున్నారని చంద్రబాబు ఆరోపించారు. చంద్రగిరి నియోజకవర్గం పరిధిలో వేలాది ఓట్లను తొలగించారని విమర్శించారు. ఆయా పరిణామాలన్నింటినీ తాము కేంద్ర ఎన్నికల కమిషన్ అధికారుల దృష్టికి తీసుకెళ్లామని వివరించారు.టీడీపీ-జనసేన నేతలపై ఆరువేలకు పైగా కేసులు నమోదయ్యాయని చంద్రబాబు అన్నారు. ఎన్నికల్లో ఎవరినీ పని చేయనివ్వకుండా నిర్వీర్యం చేస్తోన్నారని ఆరోపించారు. తెలంగాణలో ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగిందని, అలాంటి వాతావరణంలో ఏపీలో ఎన్నికలను నిర్వహించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ఎన్నికల పరిశీలకులు, ఇతర భద్రత బలగాలను ఏపీకి పంపించాలని చంద్రబాబు డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రక్రియను ఎప్పటికప్పుడు పర్యవేక్షించడానికి ప్రత్యేకంగా ఓ సెల్‌ను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఒక్క దొంగ ఓటు ఉన్నా కూడా తాము ఈసీ దృష్టికి తీసుకెళ్తామని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకుంటామని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. ఓటర్ల జాబితాలో అవకతవకలకు పాల్పడే వారిపై అవసరమైతే కోర్టుకు వెళ్లి శిక్ష పడేలా చేస్తామని చంద్రబాబు హెచ్చరించారు. పొరుగు రాష్ట్రాల్లో నివసించే వారికి ఏపీలో ఓటు హక్కు కల్పించొద్దనడం సరికాదని వ్యాఖ్యానించారు. రెండు చోట్లా ఓటు ఉండటం నేరమే అయినప్పటికీ.. వేరే రాష్ట్రాల్లో ఓటు హక్కు లేకపోతే ఏపీలో కల్పించాల్సిందేనని డిమాండ్ చేశారు.

# పెట్టుబడులకు సానుకూలం



- తెలంగాణ రాష్ట్రం అత్యంత అనుకూలమైన ప్రాంతం
- ప్రభుత్వ పరంగా సంపూర్ణ సహకారాలు
- కంపెనీల విస్తరణకు బోలెడు అవకాశాలు
- రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- గోద్రెజ్ అగ్రోవెట్ కంపెనీతో సీఎం చర్చలు

హైదరాబాద్,జనవరి10 :

పెట్టుబడులకు తెలంగాణ రాష్ట్రం అత్యంత అనుకూలమైన ప్రాంతం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సులువైన పారిశ్రామిక పాలసీని అమలు చేయాలని నిర్ణయించినట్లు ఆయన చెప్పారు. గోద్రెజ్ అగ్రోవెట్ కంపెనీ ప్రతినిధి బృందం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డితో మంగళవారం డాక్టర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో భేటీ అయింది. పలు అంశాలపై చర్చించడం జరిగింది.తెలంగాణలో ఇప్పటికే ఈకంపెనీ పలు వ్యాపారాలు నిర్వహిస్తోంది.వంట నూనెలు, డెయిరీ, అగ్రో, వెటర్నరీ సర్వీసెస్, అగ్రో కెమికల్స్,పశువులదాణా, వెటర్నరీ సర్వీసెస్ రంగాల్లో బిజినెస్ కొనసాగిస్తోంది. మలేషియాకు చెందిన సిమ్ డార్బీ కంపెనీతో కలిసి ఖమ్మం జిల్లాలో ఇంటిగ్రేటేడ్ ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ కాం ప్లెక్స్‌ను ఈ కంపెనీ ఏర్పాటు చేస్తోంది. మంగళవారం సెక్రెటే రియట్‌లో గోద్రెజ్ అగ్రోవెట్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం సింగ్ యాదవ్ తో పాటు కంపెనీ ప్రతినిధులు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డితో చర్చలు జరిపిన సందర్భంగా ముఖ్యమంత్రి మా ట్లాడుతూ పెట్టుబడులు తెలంగాణ రాష్ట్రంలో పెట్టే పూర్తి భరో సాను ఇస్తున్నట్టు ప్రకటించారు. అన్ని రకాలుగా వస్తువులు కల్పి స్తామని హామీ ఇచ్చారు.తెలంగాణలో రియల్ ఎస్టేట్, ఫర్నీచర్, కన్స్యూమర్ గూడ్స్ రంగాల్లో ఉన్న అపారమైన అవకాశాలను పరి శీలించాలని ముఖ్యమంత్రి కంపెనీ ప్రతినిధులకు సూచించారు. ఇప్పటికే కంపెనీ చేపట్టిన ఆయిల్ పామ్, డెయిరీ బిజినెస్ ను మరింత విస్తరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా స్కిల్ డెవలప్‌మెంట్ ను ప్రోత్సహించాలని కంపెనీ ప్రతి నిధులకు ఆయన సూచించారు. తెలంగాణ ఏ ప్రాంతంలో అయి నప్పటికీ కంపెనీలను ప్రారంభించ వచ్చు అని , తమ ప్రభు త్వం సంపూర్ణంగా సహకరిస్తున్నది అనడములో సందేహం లేదని భరో సా ఇచ్చారు. ముఖ్యమంత్రితో పాటు ఐటీ, పరి శ్రమలశాఖమంత్రి శ్రీధర్‌బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో పాటు సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

# అక్రమంగా చేరిన వారు వెళ్లిపోండి

## దొంగ ఉద్యోగులకు మంత్రి పొన్నం హెచ్చరిక

## కొత్త బస్సుల కొనుగోలుకు రంగం సిద్ధం

కరీంనగర్,జనవరి10 : జెన్ కో తోపాటు ఇతర డిపార్ట్ మెంట్ లో అక్రమంగా ఉద్యోగాలు పొందిన వారు.. వెంటనే ఉద్యోగాలు వదిలిపెట్టి వెళ్ళాలని లేకపోతే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర రవాణా, బీసీ అండ్ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు. బుధవారం జిల్లా పట్టణంలో మంత్రి మార్నింగ్ వాక్ చేస్తూ.. వాకర్స్ తో కలిసి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టుపై విజిలెన్స్ విచారణ జరిగితే బిఆర్ఎస్ నేతల్లో దడ పుడుతుందని.. రూ.లక్ష కోట్లతో నిర్మించిన ప్రాజెక్టు 9 నెలలు కూడా పనిచేయలేదని విమర్శించారు. ప్రాజెక్టు అక్రమాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపిస్తామని చెప్పారు. బిఆర్ఎస్ ను కాపాడేందుకు బిజెపి నేతలు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. తాము అధికారంలోకి వచ్చి నెలరోజులు అవుతుందని.. గ్యారెంటీ స్కీంలపై ధరఖాస్తులు స్వీకరించామని.. చిత్తశుద్ధితో వందశాతం అమలు చేస్తామని తెలిపారు. మాజీ ఎంపీ వినోద్ కుమార్ అంత సచ్చీలుడైతే.. తనపై వచ్చిన ఆరోపణపై పోలీసులకు ఫిర్యాదు చేసి.. తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. భూ అక్రమాలపై చర్యలు చేపడుతామని మంత్రి అన్నారు. ఇదిలావుంటే బస్సుల్లో మహిళల ఫ్రీ జర్నీకి పెరుగుతున్న రద్దీ కారణంగా 275 బస్సులు కొనుగోలు చేస్తున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. డిసెంబర్ లో 80 బస్సులు ప్రారంభించాం..ఇపుడు మరో 275 బస్సులు కొనుగోలు చేస్తున్నాం.. వీటికి అదనంగా జూలై చివరి నాటికి మరో 1000 కొత్త బస్సులు నడుపుతామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

# నాంపల్లిలో పట్టాలు తప్పిన చార్మినార్ ఎక్స్‌ప్రెస్

## పలువురికి గాయాలు..ఆస్పత్రికి తరలింపు

## పలు ఎంఎంటిఎస్ రైళ్ల రద్దు

హైదరాబాద్,జనవరి10 : హైదరాబాద్ నాంపల్లి రైల్వేస్టేషన్‌లో చార్మినార్ ఎక్స్‌ప్రెస్ రైలు పట్టాలు తప్పింది. చెన్నై నుంచి హైదరాబాద్‌కు వచ్చిన రైలు నాంపల్లి స్టేషన్‌లో ఆగే క్రమంలో డెడ్ ఎండ్ గోడను ఢీకొట్టింది. దాంతో రైలులోని మూడు బోగీలు పట్టాలు తప్పి పక్కకు వెళ్లాయి. ఈ ప్రమాదంలో పలువురికి స్వల్ప గాయాలయ్యాయి.నాంపల్లి రైల్వేస్టేషన్‌లో జరిగిన చార్మినార్ ఎక్స్‌ప్రెస్ ప్రమాదంతో పలు ఎంఎంటీఎస్ రైళ్లు రద్దయ్యాయి. హైదరాబాద్ (నాంపల్లి) నుంచి మేడ్చల్ (47244), మేడ్చల్ నుంచి హైదరాబాద్ (47251) ఎంఎంటీఎస్ రైళ్లను దక్షిణ మధ్య రైల్వే రద్దు చేసింది. చార్మినార్ ఎక్స్‌ప్రెస్ ప్రమాదంపై.. దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్ఓ రాకేష్ మాట్లాడుతూ.. ట్రైన్ డెడ్ ఎండ్‌ను ఢీకొట్టడం వల్ల ఈ ప్రమాదం చోటుచేసుకుందన్నారు. ఎస్ టూ, ఎస్ త్రీ, ఎస్ సిక్స్ బోగీలు ఈ ప్రమాదంలో పట్టాలు తప్పాయన్నారు. రైలు ప్రమాదంపై దర్యాప్తు చేస్తున్నామని.. ఇప్పుడే ప్రమాదానికి కారణాలు చెప్పలేమని అన్నారు. రైలు ప్రమాదంలో ఆరుగురు గాయపడ్డారని వారికి రైల్వే హాస్పిటల్‌లో చికిత్స కొనసాగుతోందని అన్నారు. ప్రయాణికులంతా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లోనే దిగిపోయారని రాకేష్ తెలిపారు. రైలు ప్రమాదంతో నాంపల్లికి వచ్చే పలు ఎంఎంటీఎస్ రైళ్ళను రద్దు చేశామన్నారు. రైలు ప్రమాదంపై కమిటీ దర్యాప్తు చేస్తోందన్నారు. పునరుద్ధరణ పనులు పూర్తి అవుతాయని రాకేష్ వెల్లడించారు.

# ప్రజాపాలన దరఖాస్తుల్లో లబ్దిదారులకు న్యాయం

ఖమ్మం,జనవరి10 : గత ముఖ్యమంత్రి మాటలకే పరిమితమై ప్రజాసంక్షేమ కార్యక్రమాలు తుంగలో తొక్కారని మాజీ సిఎం కెసిఆర్‌పై మంత్రి తుమ్మల విమర్శించారు. ఈనాటి ముఖ్యమంత్రి ప్రజల వద్దకు పంపించి ప్రజల ముందే ఆ కార్యక్రమాలు చేసుకోమని చెప్పారన్నారు. ఆరు గ్యారెంటీలు పేద ప్రజలు కోరుకునే కనీస అవసరాలని చెప్పుకొచ్చారు.ఎంత డబ్బు, అహంకారం, అధికారం ఉన్నా ప్రజల ముందు దిగదుడుపే అని తెలంగాణ ప్రజలు నిరూపించారని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. అందరం ఏది కాదనుకున్నామో, వద్దనుకున్నామో దానికి అనుగుణంగా పనిచేయాలన్నారు. ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులలో ఎవరైతే నిజంగా అర్హులో వారిని గుర్తించాల్సిన బాధ్యత ఉందన్నారు. అధికారులు కూడా నిజమైన అర్హులకు ఇస్తే అది ఇందిరమ్మ రాజ్యం అవుతుందన్నారు. ఈ సంవత్సరం ఖరీఫ్ పంటకాలానికి ఖమ్మం జిల్లాలోకి గోదావరి జలాలు ప్రవేశిస్తాయని స్పష్టం చేశారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటుదాం




(మొదటిపేజీ తరువాయి)

ఆ ఎన్నికల్లో అదే ప్రజలు టీడీపీని తిరిగి భారీ మెజారిటీ తో గెలిపించిన సంగతి తెలిసిందే. ఈ వాస్తవం, చరిత్ర మనం మరువగూడదన్నారు. తెలంగాణ భవన్ లో పార్లమెంటరీ నియోజక వర్గంల సమావేశాలను ఆయన వరుసగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మంగళవారం నాడు ఇక్కడ మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నిలుపుకునే నిజాయితీ చిత్తశుద్ధి కాంగ్రెస్ పార్టీకి వుండదన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై నెలదాటిందన్న కెటిఆర్, వచ్చిన తెల్లారినించే వాగ్దానాలు అమలు చేస్తామని ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ ఎస్టీ బీసీ ఇతర వర్గాలకు ఇచ్చిన హామీల అమలులో కాలాయపన దిశగా అడుగులేస్తున్నదన్నారు. ఇందుకు కాంగ్రెస్ పార్టీ నెల రోజుల పాలనా పోకడలే సాక్ష్యం అన్నారు. వాగ్దానం చేసిన దానికి భిన్నంగా కాంగ్రేస్ ప్రభుత్వం వ్యవహరించడం పట్ల ప్రజల్లో అసహనం ప్రారంభమైందని, ఇదిలాగే కొనసాగే పరిస్థితి ఉన్నదన్నారు. ప్రజలకిచ్చిన వాగ్దానాల అమలుకోసం కాంగ్రెస్ పార్టీ మీద వత్తిడితెస్తూ తెలంగాణ ప్రజలకోసం బిఆర్ఎస్ పార్టీ పోరాడుతుందన్నారు. ఈ దిశగా మనందరం కార్యోన్ముఖులం కావాల్సివుంటుందని కెటిఅర్ పార్టీ శ్రేణులకు దిశానిర్ధేశం చేశారు.అధికారంలో ఉన్నప్పటి కన్నా ప్రతిపక్షంలో ఉంటేనే మరింత పోరాట పటిమ చూపగలమని, మనమంతా ఉద్యమంలో గట్టిగా పోరాడిన వాళ్ళమేనని కెటిఅర్ గుర్తు చేశారు. మొన్న అసెంబ్లీ సమావేశాల్లో పార్టీ పోరాట పటిమను తెలంగాణ ప్రజలు చూశారని, రానున్న రోజుల్లో కేసీఆర్ అసెంబ్లీ కొస్తే ఇంకా ఎలా ఉంటుందో ఊహించుకోవాలన్నారు. కేసీఆర్ అధికారం లో ఉండటం కన్నా ప్రతిపక్షం లో ఉండటమే కాంగ్రెస్ పార్టీకి ప్రమాదకరమని, సీఎం అనే రెండక్షరాల కన్నా కేసీఆర్ అనే మూడు అక్షరాలే పవర్ ఫుల్ అన్నారు. ఫిబ్రవరిలో కేసీఆర్ ప్రజల మధ్యకు వస్తారని తెలిపారు. పార్లమెంటు నియోజక వర్గాల సమీక్షలు ముగియగానే అసెంబ్లీ నియోజక వర్గాల సమీక్షలు ఉంటాయని, త్వరలోనే రాష్ట్ర ,జిల్లా కమిటీలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రతీ రెండు మూడు నెలలకోసారి అన్ని కమిటీల సమావేశాలు క్రమం తప్పకుండా ఏర్పాటు చేస్తాన్నారు.

ఖమ్మం వంటి ఒకటి రెండు జిల్లాల్లో తప్పితే ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్ పార్టీ ని పూర్తిగా తిరస్కరించలేదు అనడానికి మనం సాధించిన అసెంబ్లీ ఫలితాలే నిదర్శనమన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066